## పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




2లో...

### రంజాన్ వేళలు

ఇఫ్తార్


సా॥ 06 : 31

సహర్

ఉ॥ 04 : 22




# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

గురువారం 30, మార్చి 2023 16 పేజీలు




వివరాలు 2లో..

## శ్రీరామ నవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

నడిగూడెం, మార్చి 29 ప్రభాతవార్త: శ్రీరామనవమి వేడుకలకు శ్రీ కోదండరామస్వామి ఆలయాలు ముస్తాబయ్యాయి. సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవాలయాల నిర్వహణ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు. ఆలయాలను విద్యుత్ దీప కాంతులతో అలంకరించారు. వాల్మీకి మహర్షి రాసిన రామాయణాన్ని పారాయణం చేయనున్నారు.

**శ్రీ కోదండ రామస్వామి దేవాలయాల్లో ఏర్పాట్లు పూర్తి**

**సూర్య భగవానునడి ప్రార్థనతో ఉత్సవం ప్రారంభం**

## ఆగమాగం చేస్తున్న అకాల వర్షాలు



గుండాల ప్రభాతవార్త: అకాలు వర్షాలు రైతుల ఆశలపై పూర్తిగా నీళ్లు చల్లాయి. చేతి కందోచ్చిన పచ్చని పంటలు రైతుల కళ్ళెదుటనే వడగండ్ల వానలు భీభత్సంతో సృష్టించడంతో పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. ఆరుగాలం శ్రమించిన రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. ఈనెల 18, 19న ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానలు కురిసాయి. ఫలితంగా వరిపంటలు, పండ్లతోటలకు భారీగా నష్టం వాటిల్లింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 22,858 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 8275 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో8 12,873, నల్లగొండ జిల్లాలో 1,710 ఎకరాల్లో పంట నష్టం

2లో...

**అతలాకుతులమైన అన్నదాతలు**

**పరిహారం చెల్లింపులపై స్పష్టతనివ్వని ప్రభుత్వం**

**సందిగ్ధంలో అధికారులు**

### సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు

## పోషణ్ పక్వాడా కార్యక్రమం

16లో..




**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** పోషణ లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పోషణ్ పక్వాడా కార్యక్రమం అమలు చేస్తుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా అన్నారు.

## చందనపల్లి డంపింగ్ యార్డు వద్ద చిరుత కళేబరం



5లో...

### పదవ తరగతి పరీక్షల నిర్వహణకు

## పకడ్బందీగా ఏర్పాట్లు



**ప్రభాతవార్త- నల్లగొండ:** పదో తరగతి పరీక్షలు నిఘా నీడలో పక్కాగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. ఉత్తమ ఫలితాల ఆసధనే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళిక చేపట్టామన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు. ఏప్రిల్ 3 నుంచి వార్షిక పరీక్షల ఏర్పాట్లు, సన్నద్ధతపై ప్రభాతవార్తతో మాట్లాడారు.

2 లో

**జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం బిక్షపతి**

# ఆగమాగం చేస్తున్న అకాల వర్షాలు

**మొదటి పేజీ తరువాయి...**

వాటిల్లిందని స్థానిక అధికారులు ప్రాథమికంగా అంచనా వేసి నివేదికలను పంపించారు. యాదాద్రి జిల్లాలో గుండాల మండలంలోని 9 గ్రామాలు, ఆత్మకూరు మండలంలో 15, అడ్డగూడూరు మండలంలో 3 గ్రామాలోల పంటలు దెబ్బతిన్నాయి. ఈనెల 18న కురిసిన వర్షానికి 4,343 ఎకరాల్లో, రెండోరోజు కురిసిన వర్షానికి 3,800 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పంటనష్టాన్ని అంచనా వేశారు. జిల్లా వ్యాప్తంగా 3,755 మంది రైతులలకు చెందిన 8,275 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, దీంతో సుమారుగా రూ.17.13 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని వ్యవసాయ, ఉద్యానశాఖ అధికారులు అంచనా వేశారు. సూర్యాపేట జిల్లాలో వరి 11,495 ఎకరాలు, మొక్కజొన్న 42 ఎకరాలు, మామిడి 1,120 ఎకరాలు, మిరప 216 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు అధికారుల ప్రాథమికంగా అంచనా వేశారు. అలాగే నల్లగొండ జిల్లా వాప్తంగా 1,120 ఎకరాల్లో వరి, 650 ఎకరాల్లో మామిడి, పుచ్చకాయ, మిర్చి, వేరుశనగ పంటలు దెబ్బతిన్నాయి. సంఘటనలు జరిగినప్పుడు రాజకీయ నేతలు, అధికారులు చేసే హంగామా అంత ఇంత కాదు. అప్పుడే బాధిత కుటుంబాల ఆర్థిక సహాయం అందించినంత వాతావరణం సృష్టించారు. ఆచరణలో మాత్రం తమ గోస తీర్చే నాధుడే కరువయ్యారని బాధిత కుటుంబాలు కన్నీళ్ల పర్యంతం అవుతున్నారు. వడగండ్ల వానతో పండ్ల తోటలు సైతం పూర్తిగా దెబ్బతిన్నా కనికరం చూపే నాధుడే కరువయ్యారు. ఇది ఇలా ఉంటే 2020 అక్టోబర్, సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలతో అన్నదాతలు కోలుకుండా నష్టపోయారు. గుండాల మండలంలో సుమారుగా 3054 ఎకరాల్లో వరి పంటలు, 7311 ఎకరాల్లో పత్తి పంటలు దెబ్బతిన్నట్లు అప్పట్లో అధికారులు నివేదికలు పంపించారు. దెబ్బ తన్ని పంటలకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని, వ్యవసాయ రైతాంగం నెత్తినోరు బాదుకుంటున్న కనికరం చూపే నాధుడే కరువయ్యారు. దెబ్బతిన్న పంటలకు పరిహారం ఇవ్వకుండా అధికారులు నివేదికల పంపిణీకే పరిమితంఅయ్యారు. అటు వడగండ్ల వానలతో ఇటు అతి భారీ వర్షాలతో అతలాకుతలమవుతున్నారని రైతు కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. 2016 నుంచి 2022 వానాకలం సీజన్ వరకు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం నుంచి ఏరూపంలోనూ పరిహారం రాలేదు. 2019 యాసంగి, 2020 వానాకాలం సీజన్లో మునుపెన్నడూ లేని విధంగా వర్షాలు కురవడంతో జిల్లా రైతులు భారీగా నష్టపోయారు. అకాల వర్షాల కారణంగా 2016 వానాకాలం సీజన్ నుంచి 2020 వానాకాలం సీజన్ సుమారుగా 74,600 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. మరో 15వేల ఎకరాల్లో పత్తి, కంది పంటలను రైతులు నష్టపోయారని అధికారులు లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాస్తవంగా అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి సకాలంలో పరిహారం అందేలా అధికారులు నివేదికలు తయారు చేసి ఏ మేరకు పంపిస్తారో వేచి చూడాల్సిందే.

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాయి...**



వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి..పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం. అన్ని కేంద్రాల్లో డ్యూయల్ డెస్కులు, తాగునీరు, వెలుతురు పక్కాగా ఉండేలా చూశాం. గదుల్లో లైట్లు, ఫ్యాన్ల సదుపాయం కల్పించడంతో పాటు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూస్తున్నాం. దూరప్రాంత విద్యార్థులకు ఆర్‌టిసి అధికారుల సాయంతో బస్సులు ఏర్పాటు చేస్తున్నాం. కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు విద్యుత్ అధికారులకు, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు, ప్రతిపరీక్ష కేంద్రకు పరీక్ష పేపర్లు అందేవిధంగా ట్రావెలింగ్ ఏర్పాటు చేశాం.ఈనెల 24 నుంచి జిల్లా విద్యాశాఖ వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకునేలా ఏర్పాట్లు చేశారు. విద్యార్థి పుట్టినతేదీ, ఆధార్ నంబర్ నమోదు చేసి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఈసారి ఆరు పేపర్లే... ప్రస్తుతం 11పేపర్లకు బదులు 6పేపర్లతో పరీక్షలు నిర్వహిస్తున్నందున సిలబస్‌పై పూర్తి అవగాహన కల్పించేందుకు పునశ్చరణ తరగతులు నిర్వహించాం. రాష్ట్ర విద్యాశాఖ పాఠ్యాంశాన్ని సులభతరం చేసి అభ్యాస దీపికలు అందించింది. రెండు దశల్లో ప్రీఫైనల్ పరీక్షలు నిర్వహించాం. దీంతో పాఠ్యాంశాలపై పూర్తి అవగాహన కలిగింది. వెనుకబడిన విద్యార్థులపై దృష్టిపెట్టాలని ఇదివరకే ఉపాధ్యాయులకు సూచించాం.ఉత్తమ ఫలితాలు వస్తాయని పూర్తి విశ్వాసంతో ఉన్నాం.

సిసి కెమెరాలతో పర్యవేక్షణ... పరీక్ష కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్ గదుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నాం. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండే కేంద్రాల్లో ప్రధాన ద్వారం వద్ద సైతం బిగిస్తాం. ప్రశ్నాపత్రాల్ని వాటి పర్యవేక్షణలోనే తెరవడం, సీల్ చేయడం వేయాలి. విద్యార్థులు చూచిరాతకు పాల్పడితే ఆ గది ఇన్విజిలేటర్ బాధ్యత వహించాల్సి ఉంటుంది. విధుల్లో ఉండే సిబ్బందికి ఇదివరకే శిక్షణ ఇచ్చాం.

ప్రశాంతంగా రాయాలి... ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి జిపిఎ సాధించాలి. ఫోన్లకు దూరంగా ఉండాలి. మంచిగా నిద్రపోవాలి. పోషకాహారం తీసుకోవాలి.

సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావొద్దు... విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందే చేరుకోవాలి. ఉదయం 9.30గం.లకు పరీక్ష ఉంటే 8.45నుంచే కేంద్రంలోకి అనుమతిస్తారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తులు తీసుకురావొద్దు.సెంటర్‌కు 100మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది.

కఠినచర్యలు తీసుకుంటాం... పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజులు కట్టలేదని హాల్‌టిక్కెట్లు ఇవ్వకుండా ఇబ్బంది కలిగిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటాం. విద్యార్థులు హాల్ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకొని నేరుగా పరీక్షకు హాజరు కావచ్చు. ఎలాంటి అభ్యంతరం లేదు.

జిల్లా వివరాలు... పరీక్షల తేదీ: ఏప్రిల్ 3 నుంచి 13వరకు

మొత్తం పరీక్షా కేంద్రాలు: 106 సెంటర్లు, ఒకటి ప్రైవేట్ సెంటర్

చీఫ్ సూపరింటెండెంట్లు: 107

డిపార్ట్‌మెంటల్ అధికారులు: 1110

హాజరయ్యే విద్యార్థుల సంఖ్య: 19234మంది, 180మంది గతంలో ఫెయిల్ అయిన వారు.

# పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి...**

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** ఇంటర్మీడియేట్ పరీక్షలు నిర్వహించిన మాదిరిగానే రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలు సైతం పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కోరారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణ విషయమై బుధవారం ఆమె హైద్రాబాద్ నుండి రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యశాఖ డైరెక్టర్ దేవసేనలతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, విద్యాశాఖ అధికారులు, పోలీసులు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో నిర్వహించారు. ఈ సంవత్సరం ఏప్రిల్ 3 నుండి 13 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్రంలో సుమారు 4లక్షల 90వేల మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారని ఇందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గతంలో మాదిరిగా కాకుండా ఈ విడత 11 పేపర్లకు బదులుగా కేవలం 6పేపర్లు మాత్రమే ఉంటాయని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని జిల్లాలలో ఆర్టీసి ప్రత్యేక బస్సులను నడపాలని విద్యుత్‌శాఖ ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాను చేయాలని, అన్ని పరీక్ష కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ముఖ్యంగా ఫర్నిచర్‌పై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె ఆదేశించారు. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు ఉంటాయని, అయితే ఫస్ట్ లాంగ్వేజ్ కాంపోజిట్ కోర్సు సంబంధించిన పేపరు అదే విధంగా సైన్స్ పేపర్లు మాత్రం ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.50 వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద తగినంత నీడ, త్రాగునీరు, ప్రథమ చికిత్సకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని,పరీక్ష కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధింపు, జీరాక్స్ కేంద్రాల మూసివేత, తదితర అంశాల పట్ల జిల్లా కలెక్టర్లు శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా మంత్రి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆ జిల్లాలో చేసిన ఏర్పాట్ల విషయమై అడిగి తెలుసుకున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్.పి. అపూర్వరావ్, అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు, విద్యాశాఖ అధికారి భిక్షపతి, ఇతర అధికారులు హాజరయ్యారు.



# శ్రీరామనవమి వేడుకలకు ఆలయాలు ముస్తాబు

**మొదటి పేజీ తరువాయి...**

దేశంలోని ప్రజలంతా సిరిసంపదలతో సుఖసంతోషాలతో ఉన్నప్పుడు అది రామరాజ్యమని హిందువుల విశ్వాసం, నమ్మకం. ఈ పండుగ ప్రతి స వత్సరం మార్చి, ఏప్రిల్ మాసాల్లో వస్తుంది. ఉదయాన్నే సూర్యభగవానుడిని ప్రార్థన చేయడంతో ఈ వేడుకలు ప్రారంభం అవుతాయి. శ్రీరాముడు త్రేతాయుగంలో జన్మించాడు. వసంత రుతువులో చైత్రశుద్ధ నవమి రోజు పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్న ంలో అభిజిత్ ముహూర్తంలో జన్మించాడు. అభిజిత్ ముహూర్తం అంటే మధ్యాహ్న ం 12 గంటల సమయమని అర్థం. 14 స వత్సరాల అరణ్యవాసం, రావణ సంహరణ అనంతరం శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యలో పట్టాభిషిక్తుడు అయ్యాడు. ఈ శుభపరిణామం చైత్రశుద్ధ నవమి రోజు జరిగిందని ప్రజల నమ్మకం. అందుకే చైత్ర శుద్ధ నవమి రోజు సీతారాముల కళ్యాణాన్ని వైభవోపేతంగా జరుపుకుంటారు. హిందువులు తమ ఇళ్లలో సీతారాముల విగ్రహాలతో కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. భద్రాచలంలో రామదాసు నిర్మించిన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం వేడుకలు వైభవోపేతంగా జరుగుతాయి. ఈ ఏడాది రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ శ్రీరామనవమి వేడుకల నిర్వహణకు కోటి రూపాయలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున తలంబ్రాలు, పట్టు వస్త్రాలు స్వామి వారికి సమర్పిస్తారు. ఇదిలా ఉండగా వాల్మీకి రాసిన రామాయణం ప్రకారం అయోధ్యకు రాజైన దశరథుడికి ముగ్గురు భార్యలు. కౌసల్య, సుమిత్ర, కైకేయి. సంతానం లేకపోవడంతో దశరథుడు ఎంతో భాదపడ్డాడు. రాజ్యానికి వారసులు ఉండాలనే ఉద్దేశ్యంతో సంతానం కలగాలని కోరుకున్నాడు. ఈ క్రమంలో వశిష్ట మహాముని పుత్ర కామేష్టి యాగం చేయమని సూచించాడు. రుష్యశృంగ మహామునికి యజ్ఞాన్ని నిర్వహించే బాధ్యతలు అప్పగించమన్నారు. ఈ నేపథ్యంలో దశరథుడు ఆయన ఆశ్రమానికి వెళ్లి అయోధ్యకు తీసుకువచ్చాడు. యజ్ఞానికి తృప్తి చెందిన అగ్నిదేవుడు పాయసంతో నిండిన ఒక పాత్రను దశరథుడికి ఇచ్చి భార్యలకు ఇవ్వమని చెప్పాడు. దశరథుడు అందులో సగ భాగం మొదటి భార్య అయిన కౌసల్యకు, రెండవ సగ భాగం చిన్న భార్య అయిన కైకేయికి ఇచ్చాడు. వారిద్దరు తమ వాటాల్లో సగం మిగిల్చి రెండవ భార్య అయిన సుమిత్రకు ఇచ్చారు. కొంత కాలంలో వారు ముగ్గురు గర్భం దాల్చారు. చైత్ర మాసం 9వ రోజైన నవమి రోజు మధ్యాహ్న సమయంలో కౌసల్య శ్రీరాముడికి జన్మనిచ్చింది. కైకేయి భరతుడికి, సుమిత్ర లక్ష్మణ, శత్రుఘ్నులకు జన్మనిచ్చారు. శ్రీరాముడు ధర్మ సంస్థాపనార్థం అవతరించిన శ్రీ మహావిష్ణువు ఏడవ అవతారం. రావణుడిని అంతమొందించేందుకే రాముడు అవతరించాడు. రాముడి జీవిత చరిత్ర రామాయణం చదివి ప్రతి ఒక్కరు తెలుసుకుంటున్నారు. శ్రీరామ రామ రామేతి రమే రామే మనో రమే! సహస్ర నామ తత్తుల్యం రామ నామ వరాననే!! ఈ శ్లోకాన్ని శ్రీరామనవమి రోజు ఆలయాల్లో ప్రతి ఒక్కరు స్మరిస్తారు. మూడుసార్లు ఈ శ్లోకాన్ని స్మరిస్తే ఒక విష్ణు సహస్రనామ పారాయణ ఫలితమే కాదు భక్తులకు శివసహస్ర నామ ఫలితం కూడా లభిస్తుంది. శ్రీరామనవమి రోజున వీధుల్లో పెద్ద పెద్ద పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణాన్ని చేస్తారు. ఇళ్లల్లో రాముడిని పూజించి వడపప్పు, పానకం, నైవేద్యం పెట్టి అందరికీ పంపిణీ చేస్తారు. శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆలయాలను ముస్తాబు చేయడంతో భక్తులు కన్నులవిందుగా తిలకించి సీతారాముల కృపకు పాత్రులు కానున్నారు.

## రాజన్న ఆలయంలో

# నేడు రాముని లగ్గం

**- కళ్యాణానికి ముస్తాబైన రాజన్న ఆలయం**

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో నేడు సీతారాముల కళ్యాణం జరగనుంది. కళ్యాణానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. రంగురంగుల విద్యుత్ దీపాల వెలుగులో రాజన్న ఆలయం విరాజిల్లుతోంది. ఉదయం స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అనుబంధ ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆలయ గెస్ట్‌హౌస్ ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపంలో రాములోరి కళ్యాణం జరగనుంది. కళ్యాణానికి ఆలయాన్ని రంగురంగుల పూలతో అందంగా అలంకరించారు. ఉదయం 11 గంటల 45 నిమిషాలకు అభిజిత్ లగ్నం సుముహూర్తమున రాములోరి కళ్యాణం జరగనుంది. కళ్యాణానికి జోగినులు, శివ పార్వతులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు.

**శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు...** నేడు శ్రీరామనవమి సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉదయం స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. శ్రీసీతారామచంద్రస్వామివారికి పంచ ఉపనిషత్తుల ద్వారా రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు చేస్తారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం వేద మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండువగా నిర్వహిస్తారు.

# పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*మునగాల, మార్చి 29 ప్రభాతవార్త*

ప్రభుత్వం గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం కోసం అంగన్‌వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఐసిడిస్, సెర్ప్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ ర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యం ఉండాలంటే పౌష్టికాహారం అవసరమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. చిరుధాన్యాల వంటకాలు తీసుకుంటే వాటిల్లో ఖనిజ లవణాలు సమపాళ్లలో అందుతాయన్నారు. గర్భిణీల్లో రక్తహీనత ఏర్పడకుండా ప్రతి రోజు ఆకుకూరలు, గ్రుడ్లు ఆహారంలో తీసుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం జరుగుతుందన్నారు. వివిధ రకాల వంటకాలను చిన్నారులకు పౌష్టికాహారంగా అందించారు. ఈ



కార్యక్రమంలో సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఎంపిటిసి గురోజ, ఎపిఎం నగేష్, చంద్రశేఖర్, సిసి సత్యం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, శ్రీలత, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నూరు శాతం ఫలితాలు సాధించాలి

*నడిగూడెం, మార్చి 29 ప్రభాతవార్త*

మండలంలోని సిరిపురం ఉన్నత పాఠశాల, కరివిరిల మోడల్ స్కూల్, రామ చంద్రాపురం ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు వీడో  ్కలు సమావేశం నిర్వహించారు. ఎంఈవో సలీం షరీఫ్ మాట్లాడుతూ 10వ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలన్నారు. ఒత్తిడి లేకుండా చదువుకోవాలన్నారు. మెరుగైన ఫలితాలు సాధించినప్పుడే పాఠశాలకు పేరు ప్రతిష్టలు వస్తాయన్నారు. సేవ్ సాయిల్ సొసైటీ వారు పర్యా వరణం - భూతాపం అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్బంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షరీఫ్, ప్రధానో



పాధ్యాయుడు శౌరి, సర్పంచ్ మంచికంటి వెంకటరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఇమామ్‌సాహెబ్, ఉపాధ్యాయులు సునీతకుమారి, సత్యనారాయణరెడ్డి, అజ్మతుల్లా, వెంకటేశ్వర్లు, సైదా, సతీష్, ఎస్ఎంసి చైర్మన్ మల్లేష్, శేషు కుమార్, సూర్యప్రకాష్, శరత్, వర్ష, సావిత్రి, లక్షి ్మ తదితరులు

## చలివేంద్రం ప్రారంభం

*కోదాడ టౌన్. మార్చి 29 ప్రభాతవార్త*



కోదాడ పురపాలక సంఘం ఆధ ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ తీవ్రమైన ఎండల నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో కార్యాలయం ముందు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కోదాడ పట్టణానికి ప్రతి రోజు ఎంతో మంది వివిధ పనుల నిమిత్తం వచ్చి వెళ్తుంటారని, ఎండా కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, డీఈఈ పిచ్చయ్య, వీరయ్య, భవాని, వెంకన్న, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ

*నడిగూడెం, మార్చి 29 ప్రభాతవార్త*



స్థానిక కొల్లు పాపయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు దాత ముందుకు వచ్చి ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. బృందావనపురం గ్రామానికి గ్రామానికి చెందిన కంభంపాటి గోవిందరావు, సర్పంచ్ గడ ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకుని పదవ తరగతి పరీక్షల్లో 10 జిపిఎ సాధించాలన్నారు. ఈ సందర్బంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, సత్యం, ఐశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ బాణాల నాగరాజు, ఆంజనేయులు, శ్రీనివాస్, సీతయ్య, శ్రీను, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఖలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ

*అనంతగిరి, మార్చి 29 ప్రభాతవార్త*



మండల పరిధిలోని గోండ్రియాల ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు యువజన సంఘం(ఖుషి యూత్) ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. బాగా చదువుకుని మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తేవా లన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హరికిషన్, ఉపా ధ్యాయులు నాగజ్యోతి, అశోక్‌రెడ్డి, లక్ష్మీనర్సయ్య, ఉపేందర్, విజయ్ కుమార్, బాలాజి, వెంకటరత్నం, రంగారావు, జానకిరామయ్య, నాగేశ్వర రావు, యువజన సంఘం అధ్యక్షుడు తోట నవీన్, యండ్రాతి గోపి, మాగి మహేష్, పెద్దపొంగు కిషోర్, మాగి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నడిగూడెం, మార్చి 29 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన నడిగూడెం, కాగితరామచంద్రాపురం గ్రామాల్లో బుధవారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. పార్టీ జెండాలను ఎగురవేశారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ ఎంతగానో కృషి చేసిందన్నారు. ఎన్‌టిఆర్ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు, నాయకులు దేవరంగుల వీరన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, మార్చి 29 ప్రభాతవార్త*



ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నుండి అందజేస్తున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రామచంద్రాపురం పిఏసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్ అన్నారు. బుధవారం స ంఘ ఆవరణలో జరిగిన మహాజన సభలో ఆయన మాట్లాడారు. దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలను తీసుకుని తిరిగి సకాలంలో చెల్లించాలన్నారు, సంఘ వార్షిక లావాదేవీలు సభ్యులకు తెలియజేశారు. సంఘం నుండి అందజేసే రుణాల వివరాలను వివరించారు. సంఘం లాభాల బాటలో పయనించేందుకు పాలకవర్గం, సభ్యులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు నాగిరెడ్డి లింగారెడ్డి, సర్పంచ్ వెంకటరెడ్డి, డైరెక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## టిడిపి ఆవిర్భావ సభకు తరలిన టిడిపి శ్రేణులు

*అనంతగిరి, మార్చి 29 ప్రభాతవార్త*



టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం హైద్రాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మండల టిడిపి శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు చాపల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణలో టిడిపికి మళ్లీ పూర్వ వైభవం వచ్చిందన్నారు. పార్టీ బలో పేతంలో భాగంగా భవిష్యత్‌లో మరింత కార్యాచరణతో ముందుకు కొన సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సోమపంగు సహదేవ, పార్టీ శ్రేణులు ఉన్నారు.

## సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించిన దాతలు

*అనంతగిరి, మార్చి 29 ప్రభాతవార్త*



మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో రామాలయంలో నేడు జరగనున్న సీతారాముల కళ్యాణానికి గ్రామానికి చెందిన గద్దె రఘు దంప తులు బుధవారం తమ కుటుంబం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. సీతారాముల కళ్యాణాన్ని భక్తులు కన్నులారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుడిపూడి వెంకటేశ్వరరావు, పోపూరి కరుణ, చుండూరు మురళి, రాణి, శ్రీలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు.

## విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

*నడిగూడెం, మార్చి 29 ప్రభాతవార్త*



స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యా ర్థినిలకు మేకల భిక్షం జ్ఞాపకార్థం వారి కుమారులు మేకల గంగరాజు, మేకల వీరబాబు చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు. బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మేకల వీరబాబు, మామిడి రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

*పెన్‌పహాడ్, మార్చి 29, ప్రభాతవార్త:*



తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో బుధవారం మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అద్యక్షులు శెట్టిపల్లి సైదులు, ప్రధాన కార్యదర్శి రావిరాల వంశీ మాట్లాడుతూ టీడీపీ పార్టీ పేద ప్రజల సంక్షేమానికి అనాడు మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీ రామారావు స్థాపించి ప్రజా సేవ చేశారని ఆయన స్పూర్తితోనే నేడు పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేద బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్నారని కొనియాడారు. రానున్న రోజుల్లో పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో మంచి రోజులు రానున్నాయని అన్నారు. అంతకుముందు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎన్‌టీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు షేక్ ఆలీ, సెనగాని మల్లయ్య, ఉప్పుల సోమయ్య, గోపగాని హుస్సేన్, మేడి శ్రీనివాస్, ఒగ్గు కనకయ్య, ముత్తయ్య, నంచారి యల్లయ్య, దుర్గయ్య, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

*అర్వపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కోడూరు గ్రామానికి చెందిన గంట శ్రీరాములు గత కొంతకాలంగా పెరాల్సిస్ వ్యాదితో బాదపడుతున్న బాదితునికి 5 వేల రూపాయలు మండల పరిధిలోని సూర్య నాయక్ తండాకు చెందిన నిరుపేద కుటుంబ మునవత్ రామ్ లివర్, రక్త సమస్యతో బాధపడుతున్న బాదితునికి 4000 రూపాయలు తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య పౌండేషన్ సభ్యులు బైరబోయిన సైదులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆరాధ్య పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు బయలుదేరిన సీపీఎం నాయకులు


*అర్వపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:*



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా హైదరాబాద్‌లో జరిగే జన చైతన్య యాత్ర ముగింపు బహిరంగ సభకు జాజిరెడ్డిగూడెం మండలం నుండి సీపీఎం నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వజ్జే శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు శిగ వెంకన్న, ఎల్లంల అవిలయ్య, వజ్జే సైదయ్య, వజ్జే వినయ్ యాదవ్, సంపతి వెంకన్న, జాటోజు సుధాకర్, రామావత్ రాములు, రమావత్ వెంకన్న, మర్రి సైదులు, పసన భద్రయ్య, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

*అర్వపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని సీతారాంపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓగా అభిషేక్, హెచ్‌ఎంగా తేజశ్రీ, ఉపాధ్యాయులుగా దీక్షిత, సాత్విక, హేమంత్, ప్రణీతలు వేషదారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఆనంద్, ఉపాధ్యయులు శోభ, అంగన్వాడీ టీచర్ భాగ్యమ్మ, సరిత, విద్యార్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ భవన నిర్మాణానికి స్థల విరాళం

*అర్వపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఉయ్యాలవాడ గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి ఎస్‌కె మమ్మద్ బేగం వైఫ్ఆఫ్ ఎస్‌కె మన్సూర్ అలీల 3.50 గుంటల స్థలాన్ని విరాళంగా ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్యాయాదవ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామశాఖ పిట్టల నర్సయ్య, మాజీ ఉపసర్పంచులు గుండె ఈశ్వర్, గోంద్ర యాదగిరి, తొట్ల గంగమ్మ, టీఆంఎస్ మండల నాయకులు తొట్ల శ్రీను, వార్డు సభ్యులు, బోడ సైదులు, గుండె పరమేస్, పిట్టల వెంకన్న, తెలుసురు సోమయ్య, బోడ నర్సయ్య, దండుగల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చుక్కమ్మ మృతి పార్టీకి తీరనిలోటు

*నూతనకల్, మార్చి 29, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని దర్శన పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాచకొండ అయోధ్య మాతృమూర్తి రాచకొండ చుక్కమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి గుడిపాటి నర్సయ్య మండల అద్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆమె భౌతిక గాయాన్ని సందర్శించి పార్టీ జెండాను కప్పి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో స్తానిక డీసీసీ కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, కేశవ చారి అశోక్, గణేస్, నరేష్ తదితరులు ఘనంగా నివాళులర్పించారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం

*అర్వపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని కాసర్లపాడు గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుదాన్యాల ఆవశ్యకత గురించి వివరించారు. పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య, ఏఎన్ఎం నాగరాణి, శ్వేత, గౌతమి, రేణుక, ఆశా కార్యకర్తలు సుజాత, అన్నపూర్ణ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోర్ బాలికలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

*ఆలేరు, మార్చి 29, ప్రభాతవార్త:*



ఆలేరు మండల కేంద్రంలో కొల్లూరు గ్రామంలో గ్యాదపాక నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షులు జనగాం శ్రీపాల్‌రెడ్డి, దశరథ, శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ

*ఆలేరు, మార్చి 29, ప్రభాతవార్త:*



ఆలేరు పట్టణ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని స్థానిక రైల్వే గేటు ఆవరణంలో తెలుగుదేశం పార్టీ మండల అద్యక్షులు మాల్‌రెడ్డి సాంబిరెడ్డి జెండా ఆవిష్కరించి, అనంతరం స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదుపరి పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షులు రాచర్ల నర్సింహులు, ప్రధాన కార్యదర్శి వద్దేమాన్ వెంకటేష్, టీన్‌స్ఫ్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బోగ సంతోస్, కొల్లూరు గ్రామశాఖ అద్యక్షులు కొంతం సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే పాదయాత్ర

*పెన్‌పహాడ్, మార్చి 29, ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వ హాయములోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మేలు జరిగిందని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దూపహాడ్ లింగాల గ్రామాల్లో హాత్ సే హాత్ జోడో మహాపాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి గల్లి గల్లి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలోనే ప్రాజెక్టులు కాలువలు నిర్మించి వ్యవసాయానికి సాగునీరు అందించామని, రైతులకు ఒకే దప్పా లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, బెల్లంకొండ శ్రీరాములు, కుందూరు వెంకటరెడ్డి, యాట ఉపేందర్, సామసురేందర్‌రెడ్డి, దాసరి మట్టయ్య, స్వామినాయుడు, గోపాల్‌రెడ్డి, నామా ప్రవీణ్, దేవేందర్, ఫరూక్, సంజయ్, ధర్మా, శ్రీరాం తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష

*పెన్‌పహాడ్, మార్చి 29, ప్రభాతవార్త:*



కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగులపాటి అన్నారం, అన్నారం బ్రిడ్జి, నారాయణగూడెం, నాగులపహాడ్, గ్రామాల్లో మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగేందర్, అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండలంలో ఏప్రిల్ నెలలో జరగనున్న మండల స్థాయి పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీస్‌రెడ్డి ఆదేశానుసారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు.

## కళ్యాణ మహోత్సవానికి హాజరైన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ వాణి శ్రీకాంత్‌రాజ్

*అర్వపల్లి, మార్చి 29, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని సూర్యనాయక్ తండా మునవత్‌రెడ్డి కళ్యాణ మహోత్సవానికి తెలంగాణ ఉద్యమకారులు, ఆరాద్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ బుధవారం హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు బైరబోయిన సైదులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


# మున్సిపల్ వార్షిక బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

నల్లగొండ టౌన్, మార్చి 29 ప్రభాతవార్త

నల్లగొండ మున్సిపాలిటీ 2023-24 వార్షిక బడ్జెట్‌కు అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన వార్షిక బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, ఎంఐఎం కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 784.86 కోట్లతో అంచనా వార్షిక బడ్జెట్ రూపొందించారు. గత సంవత్సరం కంటే ఈ వార్షిక బడ్జెట్ అంచనా వ్యయం పెరగడంతో అధికార పార్టీ కౌన్సిలర్లు సంతోషం వ్యక్తం చేశారు. 15వ ఆర్థిక సంఘం నుండి రూ. 7.1 కోట్లు, స్టేట్ ఫ్యాబింగ్ గ్రాంట్ పట్టణ ప్రగతి ద్వారా రూ.7.1 కోట్లు, రోడ్ల గ్రాంట్స్ ద్వారా రూ. 50 లక్షలు, స్వచ్ఛ భారత్, స్వచ్ఛ తెలంగాణ కింద రూ. 2.50 కోట్లు, సీఎం భరోసా నిధులు రూ. 294 కోట్లు, అమృత్ సిటీ కింద రూ. 272 కోట్లు వస్తాయని అంచనా బడ్జెట్‌లో పొందుపరిచారు. వివిధ పనుల రూపంలో మున్సిపాలిటీకి రూ. 60 కోట్లు వస్తాయని అంచనా వేశారు. 2024 ప్రారంభ నిలువ రూ. 10.10 కోట్లు అంచనా వేశారు. ఈ వార్షిక సంవత్సరం క్యాపిటల్ ఆదాయం రూ. 719.23 కోట్లు ఉండగా క్యాపిటల్ వ్యయం రూ. 539.63 కోట్లు బడ్జెట్‌లో పొందుపరిచారు. ఉద్యోగుల వేతనాలకు రూ. 1.10 కోట్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలకు రూ. 19.03 కోట్లు, బ్లీచింగ్ పౌడర్‌కు రూ. 35 లక్షలు, పారిశుద్య ఖర్చులు రూ. 35 లక్షలు, ఆయిల్ ఖర్చులు రూ. 45 లక్షలు, వాహనాల ఇన్స్యూరెన్స్‌కు రూ. 35 లక్షలు, వీధి దీపాలు, విద్యుత్ నిర్వహణ ఖర్చులు రూ. 2.52 కోట్లు, నీటి వినియోగ విద్యుత్ నిర్వహణ చార్జీలు రూ. 6.60 కోట్లుగా బడ్జెట్‌లో పొందుపరిచారు. ఈ సంవత్సరం పెంచిన బడ్జెట్‌కు అనుగుణంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని ఆయా వార్డుల కౌన్సిలర్లు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ. 784.86 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించామని తెలిపారు. ఈ అంచనా బడ్జెట్ మున్సిపల్ చరిత్రలో అతి పెద్ద బడ్జెట్ అని అభివర్ణించారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సహకారంతో పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. మర్రిగూడ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం రూ. 47 కోట్లు, అర్బన్ పార్కుల అభివృద్ధి కోసం ఒక్కొక్క పార్కుకు రూ. 2 కోట్లు కేటాయించి పట్టణంలో ఆహ్లాదం విరజిల్లే విధంగా ముందుకు సాగుతున్నామన్నారు. పట్టణంలో జరిగే అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు సహకరించి ప్రజలకు తోడ్పాటునందించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కెవి రమణా చారి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చందనపల్లి డంపింగ్ యార్డు వద్ద చిరుత కళేబరం

నల్లగొండ టౌన్, మార్చి 29 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లాలో చిరుత మృతదేహం లభించడంతో కలకలం నెలకొంది. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న నల్లగొండ మండలం చందనపల్లి గ్రామంలో చిరుత కళేబరం లభించడంతో గ్రామస్తులు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మున్సిపాలిటీ డంపింగ్ యార్డు పక్కన చెట్ల పొదల్లో చిరుత మృతదేహం కనిపించడంతో స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. వెంటనే అక్కడికి చేరుకున్న అటవీ అధికారులు చిరుత మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. డంపింగ్ యార్డు సమీపంలో పందులు పెద్ద సంఖ్యలో సంచరిస్తుండడంతో పక్కనే ఉన్న పొలాల వాళ్లు మందు పెట్టడంతో అక్కడ సంచరించే పందులు మందును తినగా ఆ పందులను చిరుత తిన్నట్లుగా అధికారులు భావిస్తున్నారు. చిరుత వారం, పది రోజుల క్రితమే చనిపోయినట్లు అటవీ అధికారులు అనుమానిస్తున్నారు. కొంత కాలంగా కేశరాజుపల్లి, శేషమ్మగూడెం, ఎస్టీ కాలనీ, చందనపల్లి గ్రామాల్లో చిరుత సంచరిస్తున్నట్లు అక్కడి ప్రజలు పేర్కొన్నారు. గతంలో ఆనవాళ్లు ఉండగా డంపింగ్ యార్డు పక్కన ఊర పందిని తిని చిరుత చనిపోయినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. చిరుత కళేబరం కూడా కుళ్లిపోయి ఉంది.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నల్లగొండ టౌన్, మార్చి 29 ప్రభాతవార్త

ప్రతిపక్ష నాయకులు, రాష్ట్ర ప్రభుత్వాలపై కక్ష కట్టి కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల కేంద్ర ప్రభుత్వ పాలనలో దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిస్థితి వచ్చిందని, మోదీ నియంతృత్వ పాలన నడుస్తుందని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీల గొంతులు నొక్కడమే పనిగా కేంద్ర ప్రభుత్వ సంస్థలు పనిచేస్తున్నాయని, సీబీఐ, ఐటి, ఈడీ వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. లిక్కర్ స్కాం, రాహుల్‌గాంధీపై అనర్హత వేటు కక్షపూరిత చర్యలని, వేల కోట్ల రూపాయలు దుర్వినియోగం అయిన రాఫెల్ స్కాం పైన, అదానీ కంపెనీ షేర్లపైన ఎందుకు విచారణ జరగదని ప్రశ్నించారు. ఎలాగైనా కెసిఆర్ కుటుంబాన్ని అప్రతిష్ట పాలు చేయాలనే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందని, దేశంలోనే అత్యంత ప్రతిభ, ప్రజాధారణ కలిగిన యువ నాయకుడు కెటిఆర్ అని ఆయనపై కూడా బురదచల్లే విధంగా కుట్రలు, కుతంత్రాలు జరుగుతున్నాయన్నారు. ఈ తరం నాయకుల్లో మంచి పరిజ్ఞానం, విజ్ఞానం, మూడు భాషల్లో అనర్గళంగా మాట్లాడే నాయకుడు కెటిఆర్ అని, కెటిఆర్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఆయనపై పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నాయన్నారు. టిఎస్‌పిఎస్‌సి పారదర్శకంగా పరీక్షలు నిర్వహిస్తుందని, ఇద్దరు వ్యక్తుల తప్పిదం వలనే పేపర్ లీక్ అయిందన్నారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ జనార్ధన్‌రెడ్డి నిజాయితీ, నిబద్ధత కలిగిన అధికారి అని, ఆయన నల్లగొండ జిల్లాలో కూడా పనిచేశారన్నారు. ఆయనపై ఎక్కడా కూడా ఒక్క ఆరోపణ కూడా రాలేదన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల అధ్యక్షులు ఎంపిలుగా ఉండి వాళ్లు ఏం మాట్లాడుతున్నారో వాళ్లకే అర్థం కావడం లేదన్నారు. కెటిఆర్ భవిష్యత్‌ను చూస్తే వాళ్లకు భయం పట్టుకుందని అందుకే ఆయనపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. గవర్నర్ వ్యవస్థను వాడుకుంటూ దుర్వినియోగం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష రాష్ట్రాలను ఇబ్బందులు పెడుతుందన్నారు. గాంధీ కుటుంబం దేశానికి ఎంతో సేవ చేసిందని, అలాంటి కుటుంబాన్ని మానసికంగా వేధించడం సబబు కాదన్నారు. మళ్లీ తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## కక్షపూరితంగానే రాహుల్‌గాంధీపై అనర్హత వేటు

నల్లగొండ టౌన్, మార్చి 29 ప్రభాతవార్త

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై మోదీ ప్రభుత్వం కక్షపూరితంగానే పార్లమెంట్‌లో అనర్హత వేటు వేశారని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు, వైస్ ఎంపిపి జిల్లపల్లి పరమేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆదిమళ్ల శంకర్ అన్నారు. మోదీ ప్రభుత్వం రాహుల్‌గాంధీపై వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్, ఎస్సీ సెల్‌ల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని రామగిరిలో గాంధీ విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించడంతో జీర్ణించుకోలేక పార్లమెంట్ నుండి బయటకు పంపిస్తుందని ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ కుటుంబం ఎప్పుడూ పదవుల కోసం పాకులాడలేదన్నారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన కుటుంబమన్నారు. ప్రధాని పదవిని కూడా వదులుకుని ప్రజల కోసం పాటుపడుతున్న రాహుల్ గాంధీని చిన్న కేసును సాకుగా తీసుకుని పార్లమెంట్‌లో అనర్హత వేటు వేసిందని ధ్వజమెత్తారు. మోదీ ప్రభుత్వం రాహుల్‌గాంధీపై తీసుకున్న నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు, ప్రజలు వ్యతిరేకిస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పదవులు లేకున్నా ప్రజల కోసం రాహుల్‌గాంధీ కుటుంబం పాటుపడుతుందని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాశం నరేష్‌రెడ్డి, సూరెడ్డి సరస్వతి, అల్లి సుభాష్, నాంపల్లి భాగ్య, సింగారపు విజయ్‌కుమార్, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, చర్లపల్లి గౌతం, మర్రి మదన్, నాంపల్లి నరసింహ, జంజరాల గిరి, పగిళ్ల రాజు, చిన్నపరెడ్డి జాన్‌రెడ్డి, శివ, నరేష్, అజయ్, కొత్తపల్లి మధు, శంకర్, రమేష్, కిరణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల అభివృద్ధిలో కౌన్సిలర్ల పాత్ర శూన్యం

నల్లగొండ టౌన్, మార్చి 29 ప్రభాతవార్త

నల్లగొండ మున్సిపాలిటీలో రూ. 700 కోట్లు అప్పులు తెచ్చి అధికార పార్టీ, మున్సిపల్ అధికారులు అభివృద్ధి చేస్తున్నారని నల్లగొండ మున్సిపాలిటీ బిజెపి ఫ్లోర్ లీడర్ బండారు ప్రసాద్ ఆరోపించారు. ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తుందని కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులను మాత్రమే మున్సిపాలిటీల ఖాతాలో వేస్తున్నారు తప్ప రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ అభివృద్ధిలో కౌన్సిలర్ల పాత్ర ఏ మాత్రం లేకుండా పోయిందని దీనికి నిరసనగా మున్సిపల్ సమావేశాలను బిజెపి పక్షాన వాకౌట్ చేస్తున్నా మన్నారు. నల్లగొండ పట్టణంలో కౌన్సిలర్లు అందరి ఆమోదంతో మరొకరోజు మున్సిపల్ బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన శాసన మండలి చైర్మన్ స్థానంలో ఉండి కూడా నల్లగొండ మున్సిపాలిటీ ఆస్తులను కొంత మందికి దారాదత్తం చేయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు కలిసి మున్సిపల్ ఆస్తులను కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన హరిత హారంలో కూడా అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని, హరితహారం నిధులను సైతం దోచుకుంటున్నారన్నారు. నల్లగొండ మున్సిపాలిటీలో విలీనమైన ఏడు గ్రామాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని, విలీన గ్రామాల వ్యవసాయ భూములను మాస్టర్ ప్లాన్ పేరుతో ఇండస్ట్రియల్ జోన్‌గా ఏర్పాటు చేయడం దారుణమన్నారు. మున్సిపల్ ఆస్తులను కాపాడడంలో మున్సిపల్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. పానగల్, చర్లపల్లిలోని ప్రజల భూముల ధరలను తగ్గించేందుకు కుట్రలు పన్నుతున్నారన్నారు. అమృత్ సీ 2.0, యూజీడీ పనులు నత్తనడకన సాగుతున్నాయని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు రావిరాల పూజిత వెంకటేశ్వర్లు, గర్రం ధనలక్ష్మి వెంకన్న, నాయకులు బొజ్జ నాగరాజు, దాసరి సాయి, కంకణాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

నూతనకల్, మార్చి 29, ప్రభాతవార్త:




మండల పరిధిలోని ఎడవల్లి గ్రామానికి చెందిన కట్టబుక్క రాములు ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం మండల సీనియర్ నాయకులు గాజుల తిరుమలరావు ఆధ్వర్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి క్వింటా బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొప్పర్ల బాబు, ఎంపీటీసీ ఏర్పుల నరేష్, రైతుబంధు కోఆర్డినేటర్ తూముల వెంకటేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు వెంకన్న, వార్డు సభ్యులు బయ్య లింగయ్య, గాజుల ఉపేందర్, వీరయ్య, పీఏసీఎస్ మెంబర్ దాసరి బాబురావు, చెరువు చైర్మన్ తలారి భద్రయ్య, ఉపాధ్యక్షులు బయ్య మధు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై యువత ఉద్యమించాలి

.......రాష్ట్ర ఇన్చార్జ్ శ్రీనివాస్

దేవరకొండ,29మార్చి,ప్రభాతవార్త:



ప్రజా సమస్యలపై యువత స్పందించాలని యూత్ జోడో బూత్ జోడో ప్రోగ్రాం రాష్ట్ర ఇన్చార్జ్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలో పిఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన యూత్ జోడో బూత్ జోడో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ప్రస్తుతం నిధులు ,నియామకాల జాడ లేదని ,ప్రకటన పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం అవలంబి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను బూత్ స్థాయిలో తిప్పికొట్టాలన్నారు. ఈ సమావేశంలో యూత్ జోడో బూత్ జోడో ప్రోగ్రాం దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ నేనావత్ ప్రవళిక, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జూలూరి ధనలక్ష్మి, లక్ష్మి తిరుపతి, కొర్ర రాంసింగ్‌నాయక్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు బలంగా ఉంటేనే .... పార్టీ బలంగా ఉంటుంది

వలిగొండ (ప్రభాతవార్త):



కార్యకర్తలు బలంగా ఉంటేనే – పార్టీ బలంగా ఉంటుందని గజ్వేల్ ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం బుధవారం మండల కేంద్రం తో పాటు మండలంలోని సంగెం గ్రామంలో 2 ఎంపీటీసీల పరిధి సంగెం, వర్కట్ పల్లి, దొరకారం, జాలుకాలువ, నెమలికాల్వ గ్రామ పరిధి ఆత్మయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని సాయి గణేష్ పంక్షన్ హాల్లో 3 ఎంపీటీసీల పరిధిలో ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్త ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని అన్నారు. భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి, మాట్లాడుతూ.. భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, ఏ ఒక్క కార్యకర్త నిరకుశకు గరికావద్దని, భువనగిరి నియోజకవర్గంలోని ప్రజలంతా నా కుటుంబం అని, ఏ ఒక్కరికి ఆపద వచ్చిన నేను అండగా ఉంటానని, అందరికి పదవులు ఇవ్వడం సాధ్యం కాదని, పదవులతో పని లేకుండా పార్టీ కోసం పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరిని కలుపుకోని పోవాలని, ఎవరితో దురుసుగా ప్రవర్తించి పార్టీకి నష్టం కలిగిలే వ్యవహరించ వద్దని అన్నారు. నియోజకవర్గ అబివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. కార్యకర్తలు సూచనలు, సలహాలు స్వీకరించి సమ్యసల పరిష్కరిస్థానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి, ఎమ్మె లింగస్వామి, జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా, మండల రైతు కొఆర్డినేటరుల కొలువుల అమరేందర్, పడమటి మమత నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు మద్దెల మంజు నాగరాజు, రాఊష నాయకులు పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్పిటీసీ మొగిళ్ల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు, ఆత్మ చైర్మన్ గంగదారి రాములు, మామిండ్ల రత్నయ్య, ఆయిటి పాముల రవీంద్ర, ఎంపీటీసీ వలుసం రమేష్, సంగెం సర్పంచ్ కీసరి, రాంరెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ర్యాంకుల సాధన తోనే లక్ష్య సాధన, ప్రత్యేక గుర్తింపు

రాజాపేట (ప్రభాతవార్త):




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధానో పాధ్యాయులు బూరుగు మహేందర్ రెడ్డి సభాధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా గ్రామసర్పంచ్, సత్యసాయి సేవా ట్రస్ట్ రాజాపేట మండల అధ్యక్షులు బెజుగం రాజేశ్వర్ గుప్త, సభ్యులు మాడిశెట్టి సత్యనారాయణ, బీర్రు బాలికిషన్‌లు విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్నులను అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుల సంఘం తరపున విద్యార్థులకు చిలుకూరు బాలాజీ దగ్గర అర్చన చేయబడిన పెన్నులను విద్యార్థులకు గిఫ్ట్‌గా అందజేశారు. అనంతరం పాఠశాల 9వ తరగతి విద్యార్థులు 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని, సరస్వతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం విద్యార్థులకు పెన్ను, హాల్ టికెట్ కవర్‌ను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానో పాధ్యాయులు, అతిధులు మాట్లాడుతూ.. విద్యార్థులు అందరూ తమ నేర్చుకున్న అంశాలను పరీక్షల్లో ఆందోళన చెందకుండా క్రమ పద్ధతిలో రాయాలని, అదేవిధంగా తాము కోరుకున్న లక్ష్మాలను చేరే విధంగా లక్ష్యసాధన కోసం తమ జీవితాన్ని ధారపోయాలని అభిలాషించారు. అనంతరం సబ్జెక్ట ఉపా ధ్యాయులు మాట్లాడుతూ.. అందరూ ప్రశ్నా పత్రాన్ని క్షుణ్ణంగా చదివి సమాధానాలు వరుస క్రమంలో రాస్తే మార్కులు ఎక్కువగా సాధించే అవకాశం ఉంటుందని, బిట్ పేపర్‌లో నెగిటివ్ మార్కులు లేనందున అన్నిటికి జవాబులు రాయాలని కోరారు. చివరగా 10వ తరగతి విద్యార్థులు మాట్లాడుతూ.. వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసినందుకు 9వ తరగతి విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, సీఆర్పి వెంకటరెడ్డి, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థిపై కోతుల దాడి

శాలిగౌరారం, మార్చి 29 (ప్రభాతవార్త)

కోతులు దాడి చేసి గాయపరిచిన సంఘటన శాలిగౌరారంలో బుధవారం చోటుచేసుకుంది. ఉపాధ్యాయులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వేణు అనే విద్యార్థి ఇంటర్వెల్ సమయంలో బయటికి వచ్చిన సందర్భంగా కోతులు దాడి చేసి గాయపరిచాయి. వెంటనే అప్రమత్తమైన ఉపాధ్యాయులు కోతుల గుంపును అక్కడి నుండి తరిమివేసి విద్యార్థిని ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించినట్లు తెలిపారు. రోజూ ఉపాధ్యాయులు తరగతి దిలో పాఠాలు భోదిస్తున్న సమయంలో కోతులు తరగతి గదిలోకి ప్రవేశించి విద్యార్థులు తెచ్చుకున్న తినుబండారాలు లాక్కుంటున్నాయని, విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్న సమయంలో వారిపై దాడి చేస్తుండడంతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి నివారణ చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నాగం ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతుల ప్రధానం

కనగల్, మార్చి 29 (ప్రభాతవార్త

నాగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నాగం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఈ నెల 15న ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బుధవారం ముగింపు కార్యక్రమం సందర్భంగా గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ. 30 వేలు, ద్వితీయ బహుమతి రూ. 20 వేలు, తృతీయ బహుమతి రూ. 10 వేల నగదును ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆటలపై దృష్టి సారించడం వలన మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాకులు పరశురాం, మహేష్, తిరందాసు కనకయ్య, బెజవాడ నంద, గోపి, యాదగిరి, జనగాం భిక్షం, ఆడిమళ్ల దేవేందర్, కాడింగు ముత్యం, పగడాల వెంకటేశం, శివాజీ, కట్టకుమార్, కొంగల రమేష్, అశోక్, కట్టకుమార్, తలారి కిరణ్, నీలకంఠ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ సెక్రటరీగా ఎర్రగుంట కిరణ్‌కుమార్

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన ఎర్రగుంట కిరణ్‌కుమార్ ఆలేరు బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి తుంగ హరికృష్ణ బుధవారం విలేకరులకు తెలియజేశారు. కిరణ్‌కుమార్ ఎన్నిక పట్ల రాజాపేట మండలంలోని అధికారులు, నాయకులు, ఉద్యోగులు, కుర్రారం గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# తుర్కపల్లిలో పోషణ అభియాన్

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బుధవారం పోషణ అభియాన్ సమావేశాన్ని నిర్వహించారు. చిరుధాన్యాలు తినాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకో వాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ.. ఆరోగ్యమే ధ్యేయమని, పోషణ పట్వాడ భాగంగా పోషణ పక్షోత్స వాలు నిర్వహించు కుంటున్నామని, చిరుధాన్యాల వాటి గురించి అవగాహన కల్పించి కమ్యూనిటీ బేసెస్ ఈవెంట్ చేయడం జరుగుతుందని, ప్రధానంగా రక్తహీనత రూపుమాపే, ఆహారంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోనేలా గర్భిణీ, బాలింతలు, కిశోర బాలికలు తీసుకోవాలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ దిక్కు నాయక్, ఎంపీడీఓ మానే ఉమాదేవి, సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, ఎంపీటీసీ బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, మెడికల్ ఆఫీసర్, మండల సూపర్వైజర్ విజయరాణి, హెల్త్ సూపర్వైజర్ నజీమునిసా, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే వ్యక్తిత్వ వికాసం

## -గేయ రచయిత కోదారి శ్రీనివాస్

మోత్కూరు, (ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యార్థుల్లోనే సంపూర్ణ వ్యక్తిత్వం వికాసం చెందుతుందని ప్రముఖ గేయ రచయిత కోదారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని పాటిమట్ల ఉన్నత పాఠశాలలో జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే చదువుతో పాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించి పుట్టిన ఊరు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం వీడ్కోలు సమావేశం సందర్భంగా విశ్రాంత రైల్వే ఉద్యోగి మెతుకు అంజయ్య సతీమణి నాగమణి జ్ఞాపకార్థం 10వ తరగతి విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అగ్గిరాములు, ఉపాధ్యాయులు లింగమల్లు, స్వప్న, వీరాచారి, కృష్ణ, నరేష్, ఉప్పలయ్య, రామానుజమ్మ, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.




# బేగంపేట శివారులో గుప్తనిధుల కోసం తవ్వకాలు

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండలం నర్సాపురం గ్రామం నుండి బేగంపేట వెళ్లే రోడ్డు పక్కన భోగం దాని బోడ చిదురుప్ప సుధాకర్‌రెడ్డి వ్యవసాయ బావి వద్ద గుప్తనిధుల కోసం త్వకాలు జరిగిన ఆనవాళ్లు బుధవారం బయటపడింది. దాదాపు మూడు గజాలు పై తవ్వారు. సంఘటన స్థలం వద్ద పసుపు, కుంకుమ, గవ్వలు కొన్ని రకాల చెట్ల కాయలు ఉన్నాయి. పూజలు చేసినట్లు ఆనవాళ్లు ఉన్నాయి. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పరీక్ష మెటీరియల్ పంపిణీ

రాజాపేట (ప్రభాతవార్త):

పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో రాజాపేట సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు పెన్నులు, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. సరస్వతీ జూనియర్ కాలేజ్ యాజమాన్యం ఆధ్వర్యంలో పెన్నులు, హాల్ టికెట్ కవర్స్ పంపిణీ చేశారు. 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు రాయడానికి అవసరమైన సూచనలు జాగ్రత్తలు ఉపాధ్యలు తెలియజేసారు. 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు జామెట్రీ బాక్సెస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లెమాల, ఉపసర్పంచ్ రాజేశ్వర్ గుప్త, ఎస్ఎంసి చైర్మన్ మాలోత్ దేవల, పాఠశాల దాత మాశెట్టి సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఎం.మాధవి, బి.మంజుల, ఏ.మాధవిలత, పి.శిరోమణి, ఎస్.నాగమణి, ఆర్.పద్మ, కే.వరలక్ష్మి పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వసంత నవరాత్రోత్సవములు

-కన్నులపండుగవగా ఎదుర్కోలు ఉత్సవం

-కన్నులారా వీక్షించి తరించిన భక్తజనం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం యాదగిరిగుట్ట అనుబంధ దేవాలయం అయిన శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగే వసంత నవరాత్రోత్స వములు కొండపైన గల అనుబంధ శివాలయములో అత్యంత వైభవంగా నిర్వహింపబడుతున్నాయి. ఈ సందర్భంగా బుధవారం శివా లయంలో నిత్యారాధనల అనంతరం శ్రీసీతారామ చంద్రస్వామి వారి వసంత నవ రాత్రోత్స వములో భాగంగా శ్రీసీతారామహనుమత్ మూలమంత్ర జపములు, దశశాంతి పంచ సూక్త పారాయణములతో అభిషేకములు, ఆధ్యాత్మరామాయణ పారాయణము, శ్రీసీతారామహనుమత్ మూర్తులకు అష్టోత్తర శతనామార్చనలను మధ్యాహ్నం 12 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శివాలయంలో యాగ మండపంలో ఆలయ సిద్ధాంతి, ప్రధానార్చకులు, అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదేవిధంగా రాత్రి 7 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు శివలయం యాగ మండపం లో నిత్యారాధనలతో భాగంగా శ్రీసీతారామ హనుమంద్ మూర్తులకు సహస్ర నామార్చనలు, శ్రీసీతారామచంద్రస్వామి వార్లకు ఎదు ర్కోలు మహోత్స వం, నివేదన, నీరాజన, మంత్రపుష్పములు, తీర్థప్రసాద వితరణ మొదలగు కార్యక్రమాలను ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహామూర్తి, కార్యనిర్వాహణాధికారిణి ఎన్.గీత, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ సర్పంచ్‌కు ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఘన సత్కారం

గుండాల ప్రభాతవార్త:



జాతీయ పంచాయతీ పురస్కారాల్లో భాగంగా గంగాపురం గ్రామపంచాయతీకి 8 రంగాలలో మండల స్థాయితో పాటు జిల్లా స్థాయి ఉత్తమ పంచాయతీ పురస్కారం లభించడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం గంగాపురం సర్పంచ్ ధార సైదులును యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండల శాఖ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం పక్షాన ఘనంగా సన్మానం చేసి శాలువాతో సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాండ్ర అమరావతి శోభన్ పాల్గొన్నారు. మండల అధ్యక్షులు జెడ్పిటిసి కోల్కొండ లక్ష్మీరాములు, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు తొంట సత్యనారాయణ, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దార శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగటి వెంకటేష్, గుండాల బండ కొత్తపల్లి సర్పంచ్ గోపాల్ దాస్, బిక్షమమ్మ, మండల అధ్యక్షుడు గూడపు పరుశరాములు, పానుగంటి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఎవరెస్ట్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

మోత్కూరు, ప్రభాతవార్త :



టీఎస్ఆర్టీసీ మోత్కూరు బస్టాండ్‌లో ఎవరెస్ట్ యువత సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం మున్సిపాలిటీ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లా డుతూ .. ఎండల తీవ్రతను ముందే గుర్తించి ప్రయాణికుల దాహం తీర్చే ఈ మంచి కార్యక్రమం చేపట్టిందుకు ఆ సంస్థ సభ్యులను అబి నందించారు. వైస్ చైర్మన్ బొడ్డుపల్లి వెంకటయ్య, మున్సిపాలిటీ కమిషనర్ సీ.హెచ్.శ్రీకాంత్, కౌన్సిలర్లు బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, గుర్రం కవిత, మాజీ ఎంపీటీసీ జంగీ శ్రీను, కో.ఆప్షన్ మెంబర్ ఆనందమ్మ, ఎవరెస్టు యువత సమితి జిల్లా అధ్యక్షులు బీ.మధు, మండల శాఖ అధ్యక్షులు చిర్రబోయిన కొమురయ్య, బస్టాండ్ ఇంచార్జ్ అనంతుల శ్రీనివాస్‌గౌడ్, పల్లెపంద నర్సింహా, మత్స్యగిరి, గుమ్మడి రామచంద్రయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులను దపాదఫాలుగా వాడాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



యూరియా, పొటాష్ ఎరువులను ఒకేసారి కాకుండా దపా దపాలుగా వాడాలని ఏఈఓ వీరన్‌కుమార్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా నిర్వహిస్తున్న ఎరువుల వినియోగం, వరిసాగు పద్ధతి, సేంద్రియ వ్యవసాయం వంటి విషయాలపై రైతులకు అవగాహక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు దుబ్బాల పెంటారెడ్డి, బాలబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి సావిత్రిమేఘారెడ్డి

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు పురపాలక సంఘం పరిధిలోని 12వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీ.శ్రీకాంత్, వార్డు కౌన్సిలర్ కూరెళ్ళ కుమారస్వామి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుని పెట్టాలి

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుని పెట్టాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదేశానుసారం ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పిలుపుమేరకు ఆత్మకూరు(ఎం) మండల బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉపాధి హామీ పని చేస్తున్న మహిళలు బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి పోస్టు కార్డులు రాశారు. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని మహిళలు సంతకాలు చేసి పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగీత, రజిత, మానస, మాదేవి, సుమతి, అనిత, పద్మ, నీలమ్మ, అంజమ్మ, చంద్రకళ, లక్ష్మి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## నమిలలో ఎస్ఎస్‌సీ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం నమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మమతా రమేష్ హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు చక్కగా రాయడానికి తగిన సూచనలు, మెలకువలు గురించి వివరించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు జామెట్రీ బాక్సెస్, పరీక్షల కోసం పెన్నులు, పరీక్ష మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, ప్రసూనకుమారి, బుగ్గారెడ్డి, హసనోద్దీన్, మల్లేశ, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టాండింగ్ కౌన్సిల్ సభ్యునిగా లీగల్ ఆఫీసర్‌గా ఊట్కూరి కిరణ్ గౌడ్ నియామకం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ న్యాయవాది ఊట్కూరి కిరణ్‌కుమార్ గౌడ్ పోచారం మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్‌గా, లీగల్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. బుధవారం ఉత్తర్వులు జారీ చేయగా వివరాలు తెలిపారు. ప్రముఖ అడ్వకేట్ ఊట్కూరి కిరణ్‌కుమార్ గౌడ్‌కి నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పార్టీ బాధ్యులు, ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, రాజాపేట గ్రామస్తులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన తోటి సత్తయ్యకు రూ.25వేలు, ఊరటి రాములుకు రూ.35,500, శ్రీనివాస్పూర్ గ్రామానికి చెందిన కొండ బిక్షపతికి రూ.18వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ పలుగుల నవీన్‌కుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, రైతు బంధు మండల కన్వీనర్ కొమ్మిశెట్టి నరసింహులు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గోనే జహంగీర్, మాజీ సర్పంచ్ వెంకటేశం, గ్రామయూత్ అధ్యక్షులు బండారి శ్రీశైలం, కార్యకర్తలు తోట పాండు, కృష్ణ, సంజీవ, ముత్యాల కృష్ణమూర్తి, ఎండి.ఉమ్మర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మాశల్ మార్చ్ మహిళా సంఘాల ర్యాలీని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

మోత్కూరు, ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా స్వచ్ఛ మాశల్ మార్చ్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్లు, మెప్మ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై భువనగిరి షీటీం అవగహన కార్యక్రమం

తుర్కపల్లి ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం రాంపూర్ మోడల్ స్కూల్‌లో భువనగిరి షీటీం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సైబర్ నేరాలకు గురికావొద్దని ప్రతిజ్ఞ చేశారు. మొబైల్ ఫోన్‌తో ఎక్కువగా నేరాలు జరుగుతున్నాయన్నారు. సోషల్ మీడియా, ఇతర యాప్‌ల ద్వారా కూడా నేరాలు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల ఎస్ఐ రాఘవేందర్ గౌడ్, షీటీం హెడ్ కానిస్టేబుల్ అనిల్, హుమెన్ పోలీస్ పార్వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సరీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్పీ సీఈవో


*మునగాల, మార్చి 29 ప్రభాతవార్త*



మండలంలోని గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి, మునగాల, బరాఖత్ గూడెం, ముకుందాపురం, ఆకుపాముల, కృష్ణానగర్, నారాయణ గూడెం, కలకోవ గ్రామాల్లోని గ్రామపంచాయితీ నర్సరీలను బుధవారం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సురేష్ పరిశీలించారు. నర్సరీల్లో మొక్కల పెంపకంపై అధికారులు, సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. వచ్చే హరితహారం నాటికి నర్సరీల్లో మొక్కలను సిద్దం చేయాలని, ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త వాటిని పెంచేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అనంతరం గ్రామపంచాయితీ రికార్డులను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపిపి యలకా బిందు, ఎంపీవో భూపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

## పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలి

*మునగాల, మార్చి 29 ప్రభాతవార్త*



చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏప్రిల్ 3, 4, 5తేదీల్లో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్రట కార్యదర్శి గాలి శ్రీనివాస్‌నాయుడు, బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశజనాభాలో సగానికి పైగా ఉన్న బిసీలకు రాజ్యాంగ పరంగా 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అదే విధంగా కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని జంతర్ మంతర్ వద్ద ధర్నా, పార్లమెంట్ ముట్టడికి పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

*అనంతగిరి, మార్చి 29 ప్రభాతవార్త*



ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రమైన అనంతగిరిలో ఏర్పాటు చేసిన పోషణ అభియాన్ కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొని మాట్లాడారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యం ఉండాలంటే పౌష్టికాహారం అవసరమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. చిరుధాన్యాల వంటకాలు తీసుకుంటే వాటిల్లో ఖనిజ లవణాలు సమపాళ్లలో అందుతాయన్నారు. గర్భిణీల్లో రక్తహీనత ఏర్పడకుండా ప్రతి రోజు ఆకుకూరలు, గ్రుడ్లు ఆహారంలో తీసుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం జరుగుతుందన్నారు. వివిధ రకాల వంటకాలను చిన్నారులకు పౌష్టికాహారంగా అందించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ వేనేపల్లి వెంకటేశ్వరరావు, సీడీపీవో విజయచంద్రిక, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుంది

*కోదాడ రూరల్, మార్చి 29 ప్రభాతవార్త*

తెలుగు ప్రజలకు జరుగుతున్న అన్యాయం, తెలుగు వారి ఆత్మగౌరవం నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని కోదాడ నియోజకవర్గ నాయకులు ముత్తినేని సైదేశ్వరరావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి నంబూరి సూర్యంలు అన్నారు. బుధవారం టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు తెలుగు జాతికి జరుగుతున్న అన్యాయం, ఆత్మగౌరవ నినాదంతో ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. ఎన్‌టిఆర్ అధికారం కోసం కాకుండా



ప్రజా సేవ కోసం రాజకీయాల్లోక్కి వచ్చారని, ఆ కోణంలోనే పేదలకు దేశంలోనే తొలిసారిగా పక్కా ఇళ్ల నిర్మాణం, ఆహార భద్రత వంటి పథకాలు చేపట్టి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ప్రజల్లో రోజు రోజుకు తెలుగుదేశం పార్టీపై ఆదరణ పెరుగుతుందని, ఈ సందర్భంగా హైద్రాబాద్‌లో జరగబోవు ఆవిర్భావ దినోత్సవ సభకు టిడిపి శ్రేణులతో కలిసి తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పిడతల శ్రీనివాసరావు, ఉన్నం హనుమంతరావు, కొండా సోమయ్య, చాపల శ్రీను, కొల్లు గణేష్, పల్లపు నాగేశ్వరరావు, కొల్లు సత్యనారాయణ, రేవంత్‌రెడ్డి, ఏటుకూరి సురేష్, దామరచర్ల వీరప్రసాద్, సోమపంగు సహదేవ్, రాజేష్, ఈవిఆర్ చౌదరి, గుంటుపల్లి శ్రీను, థామస్, దొంతగాని శ్రీను, కొత్తా రాంబాబు, రామిరెడ్డి, వెంకటరెడ్డి, రామ్మోహన్‌రావు, నర్సింహరావు, ఉపేం ద్ర, దుర్గారావు, పిడతల శ్రీను, మధు, బాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు ఈదర సత్యనారాయణ

*కోదాడ రూరల్, మార్చి 29 ప్రభాతవార్త*

ఆదర్శప్రాయుడు ఈదర సత్యనారాయణ అని కోదాడ పబ్లిక్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వక్కవంతుల నాగార్జున, వల్లూరి రామిరెడ్డిలు అన్నారు. బుధవారం పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ శాశ్వత సభ్యులు క్లబ్ మాజీ అధ్యక్షులు ఈదర సత్యనారాయణ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్లబ్ సామాజిక సేవా రంగాల్లో ఈదర సత్యనారాయణ కృషి చిరస్మరణీయమన్నారు. ఉపాధ్యాయునిగా అక్షరాస్యత ఉద్యమంలో మండల, జిల్లా కోఆర్డినేటర్‌గా విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. జనవిజ్ఞానవేదికలో పనిచేసి మూడనమ్మకాల నివారణకు కృషి చేశారన్నారు. క్లబ్ అధ్యక్షునిగా



ఆధ్యాత్మి, పర్యావరణ సంరక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి క్లబ్‌కు వన్నె తెచ్చిన ధన్యజీవి అన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణతో అనుబంధం ఉన్న పలువురు క్లబ్ సభ్యులు, మిత్రులు గుర్తు చేసుకున్నారు. ఈదర సత్యనారాయణ ఆశయాలను సాధించాలన్నారు. అనంతరం ఈదర సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చింతలపాటి శ్రీనివాసరావు, క్లబ్ ఉపాధ్యక్షుడు తీగల కరుణాకర్, జాయింట్ సెక్రటరీ యలమందల నర్సయ్య, కల్చరల్ సెక్రటరీ తోట రంగారావు, మాజీ అధ్యక్షుడు ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, లక్ష్మీ నారాయణరెడ్డి, బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, విద్యాసాగర్‌రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున, గాయకులు రాధాకృష్ణ, క్లబ్ గౌరవ సభ్యులు, ఈదర సత్యనారాయణ

## ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్పించింది టిడిపియే

*కోదాడ టౌన్. మార్చి 29 ప్రభాతవార్త*

ప్రజల్లో రాజకీయ చైతన్యం కల్పించిన పార్టీ టిడిపియేనని కోదాడ నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ ఒరుగంటి ప్రభాకర్ అన్నారు. బుధవారం పట్టణంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ల సమాజమే దేవాలయం అని భావించి పేదల కోసం అన్న ఎన్‌టిఆర్ ఆ రోజుల్లో తెలుగుదేశం పార్టీని స్థాపించారని, పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే అధికారంలోకి వచ్చి సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిన పార్టీ టిడిపియేనన్నారు. నేటికీ తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో ఉన్నాయన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యకర్తలు



ఇంటింటికి టిడిపితో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం మున్సిపాలిటీ సమీపంలోగల ఎన్‌టిఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు వైస్ ఎంపిపి జనపనేని కృష్ణారావు, వేమూరి సురేష్, సాతులూరి గురవయ్య, నెల్లూరు సునీల్‌కుమార్, గౌని శ్రీనివాస్‌గౌడ్, గుండు నాగేశ్వరరావు, పల్లపు తిరుపతి, గుంజ పెద్ద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

*కోదాడ రూరల్, మార్చి 29 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతుందని బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ విమర్శించారు. బుధవారం స్థానిక బాపూజి శాఖ గ్రంధాలయాన్ని ఆయన పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంధాలయంలో పాఠకులు, అభ్యాసకులు, పోటీ పరీక్షలకు ప్రిపేరవుతున్న వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన పలు పరీక్షల్లో జరిగిన అవినీతి, అక్రమాలను ఎండగడుతూ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేసిన పోరాటాన్ని వివరించారు. ప్రవీణ్‌కుమార్ చేపట్టిన పోరాటానికి నిరుద్యోగులంతా మద్దతు పలకాలన్నారు. గ్రంధాలయంలో నెలకొన్న సమస్యలను గురించి నిరు ద్యోగులు వివరించడంతో స్పందించిన శ్రీనివాస్ అప్పటికప్పుడే లైట్లు, ఫ్యాన్లు అందజేశారు. స్టడీ చైర్స్ ఆర్డర్ పెట్టామని, రెండు మూడు రోజుల్లో అవి కూడా అందజేస్తామని తెలిపారు. దీంతో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కందుకూరి ఉపేందర్, చింతల రమేష్, ముదిగొండ నాగయ్య, బత్తుల శ్రీను, బత్తుల మధు తదితరులు పాల్గొన్నారు.



# పేదల జీవితాల్లో వెలుగునింపిన ఘనత సీఎంకేసీఆర్‌ది

## ఎమ్మెల్యే నోముల భగత్



**హాలియా, (ప్రభాతవార్త), మార్చి 29:**

వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. బుధవారం హాలియా లక్ష్మీనర్సింహా గార్డెన్స్‌లో హాలియా మున్సిపాలిటీ, అనుముల మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని సీఎం కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మంత్రి జగదీశ్వర్‌రెడ్డిల చొరవతో హాలియా మున్సిపాలిటీకి 40 కోట్లు మంజూరు చేయడంతో ఎడమ కాల్వ బండ్ సుందరీకరణ, ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, డిజిటల్ లైబ్రరీ, ఆడిటోరియం, షాదీఖానా, బంజారా భవన్, మినీ స్టేడియం, ప్రభుత్వం డిగ్రీ కళాశాల పనులు కొనసాగుతున్నాయన్నారు. జానా హయాంలో ప్రభుత్వ భూములు కబ్జాకు గురై అభివృద్ధి పనులు చేపిదామంటే ప్రభుత్వ భూమి దొరకని పరిస్థితి నెలకొన్నదన్నారు. 35 ఏళ్ల ఎమ్మెల్యేగా, 18 ఏళ్ల మంత్రిగా ఉండి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కానీ, 30 పడకల ఆస్పత్రి కానీ పోస్టుమార్టం సౌకర్యం కానీ స్టేడియం ఏర్పాటు చేయాలన్న ఆలోచన కలగలేదన్నారు. ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలపై బీఆర్ఎస్ శ్రేణులు గ్రామాల్లో చర్చ పెట్టాలని శ్రేణులకు సూచించారు. ప్రభుత్వానికి అండగా ఉంటే మరింత అభివృద్ధి చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, మున్సిపాల్ చైర్మన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, పెద్దవూర జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, మార్కెట్ చైర్మన్‌లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్, పిడిగం నాగయ్య, రవినాయక్, యడవల్లి నీలిమమహేందర్‌రెడ్డి, బానోతు బాబురావునాయక్, చవ్వా బ్రహ్మానందరెడ్డి, అనుముల ఏడుకొండలు, చెరుపల్లి ముత్యాలు, ఎన్నమల్ల సత్యం, నల్లగొండ సుధాకర్, దోరేపల్లి వెంకన్న, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, అన్వరుద్దీన్, రామలింగయ్య, గజ్జల శ్రీనివాస్రెడ్డి, ఉర్లగొండ వెంకటయ్య, సైదులు, రాము, నాగరాజు, వెంకటేశ్వర్లు, శేఖర్, దశరథ, శ్రీను, పోషం శ్రీనివాస్‌గౌడ్, సురభి రాంబాబు, పొదిల శ్రీనివాస్, ఉదుతూరి శ్రీనివాస్‌రెడ్డి, రాజేస్‌నాయక్, లక్ష్మణ్, రాంబాబు, వెంకట్‌రెడ్డి, గౌస్‌ద్దీన్, పిల్లి అభినయ్, సైదాచారి, కొండేటి అశోక్, పద్మ, గడ్డం రమణ, బాబుద్దీన్, సైదులు, మొగులయ్య, రామలింగయ్య, సైదులు, భానుప్రకాష్, భాస్కర్, జింకల ప్రసాద్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం

**హాలియా, (ప్రభాతవార్త), మార్చి 29:**



హాలియా మున్సిపాలిటీలోని ప్రభుత్వ డిగ్రీ కళాశలలో ఉమెన్ ఎమ్‌పవర్‌మెంట్ సెల్ తరుపున అర్థశాస్త్ర అధ్యాపకురాలు జి.కవిత అధ్వర్యంలో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రదర్శించి వాటి పోషక విలువలు, రుచుల గురించి వివరించారు. అనంతరంన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతును విద్యార్థినిలకు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవికుమార్, అధ్యాపకులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రతను పాటించాలి

**హాలియా, (ప్రభాతవార్త), మార్చి 29:**



ప్రతి ఒక్కరూ బాధ్యతగా శుభ్రత పాటించాలని మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మ, కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డిలు ప్రజలను కోరారు. బుధవారం హాలియాలో పురపాలక సంఘం అధ్వర్యంవలో స్వచ్ఛతోత్స వం 2023 కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రవంగా ఉంచుకోవాలని ప్రజలను చైతన్యపరిచారు. నేను హాలియా పట్టణాన్ని ప్రేమిస్తున్నాని, పరిశుభ్రంగా ఉంచుతానని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ పడిగె రవికుమార్, టీఎమ్‌సీ వసంత్‌కుమార్, మున్సిపాల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలి

**హాలియా, (ప్రభాతవార్త), మార్చి 29:**



అంగన్‌వాడీ కేంద్రాల్లోని పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలని సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. బుధవారం అనుముల మండలం కొత్తపల్లిలు-2 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పోషకాహార లోపం సమస్యను పరిష్కరించే లక్ష్యంత పోషణ పక్వాడా కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పోషకాహార లోపంతో ఎదగలేని పిల్లల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని, తక్కువ బరువుతో పుట్టే పిల్లల బలహీనంగా ఉండే గర్భిణీలు, గర్భిణీల్లో రక్తహీనత, మాతా శిశుమరణాల సంఖ్య లేకుండా చేసేందుకు అంగన్‌వాడీ కేంద్రాల అధ్వర్యంలో ప్రభుత్వం వివిధ రకాల సేవలను అందిస్తుందన్నారు. ప్రతి నెల వారి యొక్క పోషణ స్థితి గురించి తెలుసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మెప్మా లీడర్ , అంగన్‌వాడీ టీచర్ గోవిందమ్మ, నాగజ్యోతి, సునీత, ఆశా రాజకుమారి తదితరులు పాల్గొన్నారు

# హిండీస్ పరిశ్రమంలో రెవిన్యూ అధికారుల విచారణ

**చిట్యాల రూరల్, మార్చి 29 (ప్రభాతవార్త**



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులో హిండీస్ రసాయన పరిశ్రమలో అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని గ్రామానికి చెందిన బైకాని నాగరాజు యాదవ్ జిల్లా కలెక్టర్‌కు చేసిన ఫిర్యాధు మేరకు మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో బుధవారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పరిశ్రమను ఆయన పరిశీలించి నిర్మాణాలు చేపట్టారు. పరిశ్రమలో జరుగుతున్న నిర్మాణాలు, నాలా అనుమతి, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన డాక్యుమెంట్స్ జీరాక్స్ నకలు కాపీలను ఇవ్వాలని కంపెనీ ప్రతినిధులను అడిగారు. దీంతో వారు రేపటిలోగా అధికారులు అడిగిన డాక్యుమెంట్లను అందిస్తామని తెలిపారు. గత కొద్ది రోజులుగా కంపెనీల నుండి వెలువడే విషపూరితమైన రసాయన విషవాయువుల మూలంగా పర్యావరణం దెబ్బతిని గ్రామస్తులు, పాడి పంటలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కంపెనీల నుండి కాలుష్యం వెలువడకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ధరఖాస్తుదారుడు బైకాని నాగరాజు యాదవ్, ఏర్పుల శ్రీశైలం, అంజయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ 41వ అవిర్భావ దినోత్సవం

**హాలియా, (ప్రభాతవార్త), మార్చి 29:**



తెలుగుదేశం పార్టీ 41వ అవిర్భావ దినోత్సవాన్ని నాగార్జునసాగర్ నియోజకవర్గంలో త్రిపురారం, నిడమనూరు, అనుముల, హాలియా మున్సిపాలటీ, గుర్రంపోడు మండలాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ ఎన్‌టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా అన్ని మండలాల్లో పార్టీ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్లు ఉదుతూరి నర్సింహారెడ్డి, కొట్టే శ్రీనివాస్‌యాదవ్, సుబ్బు బలరాంరెడ్డి, మందా తిరుపతయ్య, పాతనబోయిన సైదయ్య, షేక్ సమీల్, వేముల రామస్వామి, దాసరి సైదులుయాదవ్, హరినాయక్, నర్రా పాపయ్య, ముజ్జ రవి, కన్నయ్య, రమణారెడ్డి, బట్టు భిక్షంరెడ్డి, బజ్జెజ్జికల్లు వెంకన్న, వెంకన్న, దుబ్బా రాంబాబు, ముత్తారెడ్డి, చింతమల్ల వెంకన్న, గాడిపర్తి వెంకటేశ్వర్లు, పాబుద్దీన్, బొమ్మ వెంకటయ్య, పులకరం శంకర్, వెంకన్న, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ దేవాలయ హుండీ లెక్కింపు

**చిట్యాల, మార్చి 29 (ప్రభాతవార్త**



పట్టణ ంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానం హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. గత సంవత్సరం మార్చి 30వ తేదీ నుండి ఇప్పటి వరకు ఆదాయం నగదు రూ. 1,89,570 వచ్చినట్లు దేవాదాయ ధర్మదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకులు ఎం. వెంకటలక్ష్మి, ఆలయ మేనేజర్ అంబటి నాగిరెడ్డిలు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శీలా సత్యనారాయణ, ఆలయ పూజారి దౌలతాబాద్ వాసుదేవశర్మ, డైరెక్టర్లు గంజి వెంకటేశ ం, పోకల అచ్చాలు, బుద్ధ విమల కృష్ణమూర్తి, సాయిరెడ్డి ప్రతాపరెడ్డి, జిట్టా శేఖర్, వరకాంతం నర్సిరెడ్డి, మున్సిపాలిటీ జూనియర్ అసిస్టెంట్ కస్తూరాజు వెంకన్న, సిబ్బంది మల్లారెడ్డి పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను వినియోగించుకోవాలి

తిరుమలగిరి 29 ప్రభాతవార్త

కంటి వెలుగు శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూర్యాపేట జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటచలం అన్నారు. బుధవారం తిరుమలగిరి మున్సిపాలిటీలోని 3వ వార్డు సుందరయ్య కాలనిలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు అంధత్వ నివారణ కోసం ఆరోగ్య శాఖ ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమున్న వారికి మందులు, కంటి అద్దాలు అందిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, డా.వందన, సిహెచ్‌ఓ బిచ్చునాయక్, సూపర్‌వైజర్ స్వరూపకుమారి, సంధ్యారాణి, ప్రవళిక, నర్సింహారెడ్డి, పూర్ణశేఖర్,



విజయ్, ధనమ్మ, ఆశా కార్యకర్తలు, అంగనివాడి టీచర్లు, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# సంపాందిన దాంట్లో పదిమందికి సహాయం చేయాలి;

రామన్నపేట, మార్చి29 ప్రభాతవార్త

డబ్బులు సంపాందించడం ముఖ్యంకాదని, ఆ డబ్బుల్లో కొంతభాగం పదిమందికి ఉపయోగపడేలా పనులు చేసి సహకరించాలని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిలు సూచించారు. మండలంలోని వెల్లంకి గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 4లక్షల రూపాయలతో గ్రామ మాజీ సర్పంచి కూరెళ్ళ నర్సింహాచారి తన తల్లితండ్రులు కూరెళ్ళ అంజయ్యకమలమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన సభాప్రాంగణాన్ని బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. వెల్లంకి గ్రామం అందరి సహకారంతో అన్నిరంగాలలో ముందుకు పోతుందని, విద్యార్థులు శ్రద్ధతో చదువుకుని పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలన్నారు. చదువుతో పాటుగా సాంస్కృతిక, క్రీడారంగాల్లో రాణించేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని, సెల్ఫోన్ వాడకాన్ని పూర్తిగా మానేసి తల్లిండ్రులకు చేదోడువాదోడుగా నిలవాలని తెలిపారు. విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని, సభావేదికను నర్సింహాచారిపావని నిర్మించడం అభినందనీయమని వారిని సత్కరించారు.



ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి కూరెళ్ళ విఠలాచార్య, ఎం.పి.పి జ్యోతి, ఎం.ఈ.వో శ్రీదర్, సర్పంచి ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎం.పి.టీ.సి తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎగ్గోళ్ళ లక్ష్మమ్మ, మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, ఉపసర్పంచి రవ్వ అనసూర్య, ఎస్.ఎం.సి చైర్మన్ జినుక రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తిరెడ్డి నాయకులు పున్న జగన్మోహన్, బర్ల బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిట్యాల రూరల్, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో గ్రామశాఖ సీనియర్ నాయకులు సీమ లింగయ్య ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శేపూరి సుదర్శన్, మాజీ మండల అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్, బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు జినుకల లింగస్వామిలు ముఖ్య అతిధులుగా హాజరై పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతకు ముందు లింగయ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ల అనే నినాదంతో టిడిపిని స్థాపించి తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్‌టిఆర్ అని ఆయన తెలుగు జాతికి చేసిన సేవలను కొనియాడారు. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న కాంగ్రెస్‌ను ఖంగు తినిపిస్తూ పార్టీ ఆవిర్భవించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేజిక్కించుకుందన్నారు. అనంతరం హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరగనున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలివెల్లారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ



అధ్యక్షుడు బత్తుల వెంకటేశంగౌడ్, నార్కెట్‌పల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు బందారపు శివ, చింత రాజు, తెలుగు యువత మండలాధ్యక్షుడు కానుగుల ప్రవీణ్‌కుమార్, చింత లక్ష్మణ్, లోడే చిరంజీవి, లింగాల యాదయ్య, బొల్లెద్దు రాములింగం, కోయగూర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

చిట్యాల రూరల్, మార్చి 29 ప్రభాతవార్త



మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 3 నుండి జరగనున్న వార్షిక పరీక్షల నేపథ్యంలో వారికి బుధవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు లాంటి సామాగ్రిని జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ జాల యాదగిరి, ఉపాధ్యాయులు యాదయ్య, ఆనంద్, రామకృష్ణ, రాజు, సూర్యప్రకాష్, నీరజ, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

చిట్యాల రూరల్, మార్చి 29 ప్రభాతవార్త



చిరుధాన్యాల వినియోగంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఉపసర్పంచ్ సాగర్ల నరేష్ యాదవ్ అన్నారు. మండలంలోని వట్టిమర్తి గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక పక్షం వారోత్సవాలను నిర్వహించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పోషకాహార సామాగ్రితో ప్రత్యేకంగా అలంకరణ చేసి చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఎదిగే చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. చిరుధాన్యాలు తినడం వలన ఎక్కువ పోషకాలు అందుతాయన్నారు. 2023ను అంతర్జాతీయ మిల్లెట్స్‌కు సంవత్సరంగా ప్రకటించిందన్నారు. ఈ వార్డు సభ్యులు సిరపంగి గోపాల్, నర్రా రాములమ్మ, ఎఎన్ఎం నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు ఇందిర, అరుణ పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

తిరుమలగిరి 29 ప్రభాతవార్త



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను బుధవారం నాడు అందజేశారు. విద్యార్థులకు నిలోఫతి డాక్టర్ సలహా మేరకు ఉచితంగా ఫిజియోథెరఫి చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరె కుల రాష్ట్ర అధ్యక్షునిపై దాడికి ఖండన

తిరుమలగిరి 29 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆరె కుల అధ్యక్షుడు శెట్టిపెల్లి శివాజిపై హైద్రాబాద్‌లో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆరె కుల సంఘం జిల్లా అధ్యక్షులు మాసంపల్లి మోహన్, కార్యదర్శి బస్వరి నర్సయ్యలు చెప్పారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆరె కుల సమస్యల పరిష్కారం కోసం అహర్నిషలు చేస్తున్న కృషికి ఓర్వలేకనే శివాజీపై పలువురు దుండగులు మాస్కులు ధరించి మూకుమ్మడిగా దాడి చేయడం అటవీక హేయమైన చర్య అని అన్నారు. దాడి చేసిన దోషులను ఎంతటి స్థాయి వారైన గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# స్వచ్ఛోత్సవ్ ర్యాలీ

చిట్యాల, మార్చి 29 ప్రభాతవార్త




స్వచ్ఛోత్సవ్‌లో భాగంగా బుధవారం మున్సిపాలిటీలో సర్వే రక్షణ కార్యక్రమాల నిర్వహణలో భాగంగా మహిళలతో స్వచ్ఛత ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ప్రతి వార్డులో ఇద్దరు మహిళలను ఎంపిక చేసి వారిని స్వచ్ఛత ఏజెంట్లుగా నియమించారు. ఆ ఇద్దరు మహిళలు వార్డులోని ఇతర మహిళలకు అవగాహన కల్పిస్తారు. ఈ ర్యాలీలో కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి, కౌన్సిలర్లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

# మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం

చిట్యాల, మార్చి 29 ప్రభాతవార్త



2023 ఆర్థిక సంవత్సరానికి రూ. 21.01 కోట్ల బడ్జెట్‌ను ఆమోదిస్తూ పాలకమండలి తీర్మానం చేసింది. ఆదాయ పన్నులపై రూ. 1.95 కోట్లు, ఇతర ఆదాయ పన్నులపై రూ. 1.66 కోట్లు, నాన్ ప్లాన్ గ్రాంట్లపై రూ.1.10 కోట్లు, ప్లాన్ గ్రాంట్‌లు రూ. 3 కోట్లు, ఇతర గ్రాంట్ల ద్వారా రూ. 12.52 కోట్లు, ప్రారంభ నిలువ రూ. 0.78 కోట్లుగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రత్యేక బడ్జెట్ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకటరెడ్డి, కమీషనర్ రామ్ దుర్గారెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, పందిరి గీత, జమాండ్ల జయమ్మ, జడల పూలమ్మ, జిట్ట పద్మ, కోఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, జమీరుద్దీన్, మున్సిపల్ కార్యాలయ మేనేజర్ ఫాతిమా, సిబ్బంది ఉన్నారు.

## టిడిపితోనే బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి



*వేములపల్లి, మార్చి 29 ప్రభాతవార్త*

టిడిపి హయాంలోనే బడుగుబలహీనవర్గాల అభ్యున్నతి సాధ్యమైందని టిడిపి పూర్వ వైభవానికి కార్యకర్తలు కృషి చేయాలని టిడిపి పార్లమెంటు అధ్యక్షుడు నెల్లూరు దుర్గా ప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి బలుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిందన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసిందని,రాజకీయ చైతన్యం కలిగించిందన్నారు. తెలంగాణలో పాలకులు తిరిగి పటేల్ పట్వారి వ్యవస్థను తెచ్చేందుకు దారులు వేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు జడ రాములు యాదవ్, రమేష్, గుండెబోయిన మల్లయ్య, వంటిపాక రవి, బాలు, పుట్టల వెంకన్న, గంగుల వెంకన్న, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆట్రాసిటీ కేసులు త్వరగతిన పూర్తి చేయాలి

*సూర్యాపేట, మార్చి 29, ప్రభాతవార్త:*

ఎస్సీ, ఎస్టీలపై దాడులు, దౌర్జన్యాలకుక సంబందించి తక్షణమే స్పందించి కేసు నమోదు చేసి త్వరగతిన విచారణ జరిపినప్పుడే సరైన న్యాయం అందించగలుగుతామని అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో



జిల్లాలో ఇప్పటివరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, ఎక్స్‌గేషియా వివరాలను ఇల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారిని దయానందరాణి వివరిస్తూ 2016 నుండి ఇప్పటివరకు 25 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన పిర్యాదు వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి త్వరిగతిన కేసును విచారణ చేసి ప్రాథమికంగా 25 శాతం నష్టపరిహారం ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్, ఆర్‌డిఓలు రాజేంద్రకుమార్, వెంకారెడ్డి, కిషోర్‌కుమార్, సూర్యాపేట డిఎస్పీ నాగభూషణం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శిరీష, డిటీడీఓ శంకర్, డిఎప్ఓ ఉపేందర్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి వేడుకలకు ముస్తాబైన ఆంజనేయస్వామి ఆలయం

*వేములపల్లి మార్చి 29 ప్రభాతవార్త*



వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయం నేడు నిర్వహించే శ్రీరామనవమి వేడుకలు ముస్తాబైంది. గ్రామానికి చెందిన క్రీ.శే.మిర్యాల చిన్న రామలింగయ్యమట్టమ్మ జ్ఞాపకార్థం కుమారులు మిర్యాల రామ్మూర్తి సుధాకర్ వెంకటేశ్వర్లు రూ.2లక్షలతో దేవాలయం ఇరువైపులా ప్రహరీగోడ నిర్మాణంతోపాటు దేవాలయం లోపలరేకులు వేయించడం జరిగింది. గ్రామానికి చెందిన పురోహితులు సూర్యనారయణశర్మ ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం అద్భుతంగా తయారైంది. ఆమనగల్లు శ్రీఆంజనేయస్వామి ఆలయ విశిష్టత క్రీ.పూ.1070 సంవత్సరాల కాలంలో నిర్మించినటువంటి ఈదేవాలయం ఒకే ప్రాంగణంలో శివుడు ఆంజనేయస్వామి లక్ష్మీనరసింహ స్వామి ఉండటం విశేషం దేవాలయ ప్రాంగణంలో ఏకశిలతో నిర్మించబడిన రెండు ద్వీపస్తంభాలు ఎంతో ప్రాస్తవం కలిగినవి పూర్వం ఈస్తంభాలపైన దీపాలు వెలిగించేవారని చాలాకాలం తర్వాత దాతల సహకారంతో 953 సంవత్సరాల తర్వాత ఆలయ పునర్నిర్మాణం చేయడం జరిగింది. ఈసందర్భంగా సంప్రోక్షణ మన్యసూక్త రుద్రహోమం, అభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించి సీతారాముల కళ్యాణం అంగరంగవైభవంగా ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతుంది. అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

*నాగారం 29 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఇఓ బాలునాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోని చదివినప్పుడు మాత్రమే తాము అనుకున్న గమ్యాన్ని చేరుతారని అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి వంద శాతం .ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు యాకమల్లు, కార్తీక్, రాజేందర్, మానసవీణ, కర్ణాకర్, రోజా, షరీనా, నాగరాజు, వీరమల్లు, జగన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా బెల్టు షాపులు

*నాగారం 29 ప్రభాతవార్త*

నాగారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నడుపుతున్నారని మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన యువకులు ఆరోపించారు. గ్రామానికి 10 నుండి 20 వరకు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని దీని ద్వారా గ్రామాల్లోని యువత మద్యానికి బానిసలై చెడు మార్గంలో నడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు యువకుల జీవితాన్ని పణంగా పెట్టి మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్నారని అన్నారు. ఇకనైన అధికారులు స్పందించి బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్య తీసుకోని షాపులను మూసి వేయాలని డిమాండ్ చేశారు.

## అనాధ ఆశ్రమంలో బిషబ్ జన్మదిన వేడుకలు

*నాగారం 29 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి మదర్ థెరిస్సా అనాథ ఆశ్రమంలో బుధవారం కరీంనగర్ మండల అధ్యక్షులు బిషబ్ రెవ.రూబెన్ మార్క్ 63వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రూప్ చైర్మెన్ రెవ.డి.పురుషోత్తం మాట్లాడుతూ ఆయన ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని జీసస్‌ను వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రత్నాకర్, వినిల్‌జాయ్, కడారి సోమయ్య, చింతపల్లి విజయ్, లాజర్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*ఆలేరు, మార్చి 29, ప్రభాతవార్త:*

ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు మండలంలో 31న జరిగే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పాల సెంటర్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యఅతిథులుగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ గొంగిడి మహేందర్‌రెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.

## ఘనంగా టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 29 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలంలో బుధవారం టిడిపి 41వ ఆవిర్భావ దినోత్సవ వేడులకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. టిడిపి ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తుతించారు. ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం అన్న గొప్ప నినాదంతో ఏర్పాడిన టిడిపిని రానున్న రోజుల్లో మరోసారి అధికారంలోకి తీసుకరావడం కోసం పార్టీ శ్రేణులు సంసిద్ధులు కావాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు మాక్కన అప్పారావు, మండల నాయకులు ముత్యాల విజయ్‌కుమార్, అవ్వారి సుబ్బారావు, పగిళ్ల రవీందర్, బొల్లేపల్లి భగవంతు, వలిగొండ మాధవ్, గోపరాజు భిక్షం, మొగుదాల యాదయ్య, రాములు, బొడ్డుపల్లి నర్సింహా తదితరులున్నారు.

## క్రికెట్,వాలిబాల్ టోర్నమెంట్

*చింతపల్లి,29మార్చి,ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం హరిజన పురం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్,వాలిబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్షులు చిన్నపాక నరేష్ తెలిపారు.జిల్లా క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పగడాల కనకయ్య ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తును ఆహ్వానిస్తున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో కంబాలపల్లి శేఖర్, దర్శనం సైదులు, జిల్లా నగేష్, జిల్లా సురేష్ పాల్గొన్నారు.

## బిజెపి మీడియా కన్వీనర్‌గా రెడ్డి శంకర్ నియామకం

*దేవరకొండ,29మార్చి,ప్రభాతవార్త:*



దేవరకొండ నియోజకవర్గం భారతీయ జనతాపార్టీ మీడియా కన్వీనర్‌గా రెడ్డి శంకర్ నియమితులయ్యారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కంకణా శ్రీధర్‌రెడ్డి నియమించారని తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పార్టీని సంస్థాగతంగా అన్ని వర్గాలకు చేరువచేసేలా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షులు కంకణా శ్రీధర్‌రెడ్డి,దేవరకొండ బిజెపి నాయకులకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## జడ్పిటిసి ఆర్థికసాయం

*నాగారం 29 ప్రభాతవార్త*



నాగారం మండల కేంద్రానికి చెందిన చిప్పలపల్లి శ్రీను(34), శీలోజు విశ్వనాధచారి(80) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న స్థానిక జడ్పిటిసి కడియం ఇందిర పరమేశ్వర్ మానవత థృక్పథంతో స్పందించి మృతుల కుటుంబాలకు ఒక్కోక్కరికి రూ.5000 చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సాయం అందజేసిన వారిలో సిహెచ్.నాగార్జున, డప్పు సుధాకర్, యాదగిరి, శ్రీకాంత్, రామకృష్ణ, ఆంజనేయులు, అరుణ్, వెంకటేష్, రఘు తదితరులు ఉన్నారు.

# అట్టహాసంగా సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవాలను ప్రారంభం

చౌటుప్పల్, మార్చి 29 ప్రభాతవార్త
చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన ఆవరణలో శ్రీరామ నవమి వేడుకలను బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వరపూజ, స్వస్తి వాచనం, దీక్షారాధన, అఖండ దీపారాధన, ధ్వజారోహణము, మంగళహారతి తదితర ధార్మిక కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ దంపతులు, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ ధర్మకర్తలు మునుకుంట్ల సత్యనారాయణ, ఉప్పల కుసుమ కృష్ణగుప్తా, జక్కర్తి శేఖర్, పస్తం గంగరాములు, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, పోలోజు శ్రీధర్‌బాబు, పట్టణ ప్రముఖులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మంచికంటి భాస్కర్‌గుప్తా, బొబ్బిళ్ల మురళి, కాసుల వెంకటేశం, కొసనం రాంరెడ్డి, గుజ్జుల రవీందర్‌రెడ్డి, బాల్యం వెంకటాచలపతి, పోలోజు శ్రీనివాస్‌చారి, చింతల సాయిలు, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, మునుకుంట్ల జంగయ్యగౌడ్, నల్ల



పర్వతాలు, దాడి సురేందర్‌రెడ్డి, ఊడుగు రమేష్‌గౌడ్, ఆలయ అర్చకులు పెద్ద సుధాకర్ శర్మ, కిషోర్ శర్మ తదితరులున్నారు. అదే విధంగా గురువారం నిర్వహించే స్వామి వారి కల్యాణోత్సవాలకు స్థానిక గాంధీ పార్కులో, అన్నదాన కార్యక్రమాలకు స్థానిక చౌటుప్పల్ కాంప్లెక్స్ సమీపంలో ప్రత్యేక షామియాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా పనులు చేపట్టారు.

# ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, మార్చి 29 ప్రభాతవార్త
పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్లు బొడిగె అరుణ బాలక్రిష్ణ, 11వ వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబులు అన్నారు. 10వ వార్డులో స్థానిక ప్రాథమిక పాఠశాల సమీపంలో, 11వ వార్డులో స్థానిక చేనేత సహకార సంఘం ముందు ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ నమోదు కేంద్రాలను వారు బుధవారం వేర్వేరుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆయుష్మాన్ భారత్ పథకం కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనంతరం స్థానిక చేనేత సహకార సంఘం ముందు ప్రధాని మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో గోశిక భిక్షపతి, గోశిక పురుషోత్తం, వనం ధనుంజయ్య, బడుగు కృష్ణ, నోముల రఘునాథ్, జెల్లా నారాయణ, గోశిక భాస్కర్, బావనారుషి, ధనుంజయ్య,



మురళి, రామకృష్ణ, చిట్టిప్రోలు వెంకటేశం, పోలోజు వినయ్‌కుమార్, నర్సింహాచారి, గంజి నరసింహులు, గంజి మార్కండేయ, పందుల స్వామి తదితరులున్నారు.

# దోపిడీలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: సిఐ మల్లికార్జున్‌రెడ్డి

చౌటుప్పల్, మార్చి 29 ప్రభాతవార్త
చౌటుప్పల్ మండలం, పట్టణాల్లో తరచుగా దోపిడీలు, దొంగతనాలు, పెట్రోల్ చోరీ, జీవాల దొంగతనాలు, కుక్కల దాడులు జరుగుతున్నాయని, వాటిని అరికట్టడం కోసం గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. గుర్తు తెలియని వ్యక్తులు, వాహనాలు గ్రామాల్లో సంచరిస్తే వారి వివరాలను వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఎక్కువగా రాత్రి 11 నుంచి తెల్లవారు జామున 4 గంటల వరకు జరుగుతున్నాయని, ఆ సమయాల్లో మండల వద్ద ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడంతో పాటు కాపలా ఉండాలన్నారు. ఆరు బయట ఉంచుకునే టూ వీలర్స్‌కు అదనపు లాక్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. తక్కువ ధరకు బంగారం లభిస్తుందని మాయ మాటలకు మోసపోయి నకిలీ బంగారంను కొనుగోలు చేయవద్దన్నారు. సైబర్ నేరాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, వాటి పట్ల ప్రజలు సంపూర్ణ అవగాహనతో ఉంటూ తెలియని వ్యక్తులకు బ్యాంకులకు, ఆధార్‌కు సంబంధించిన ఓటిపిలు చెప్పకూడదన్నారు. విలువైన బంగారు ఆభరణాలు, పత్రాలను బ్యాంకుల్లోని లాకర్స్‌లో పెట్టుకోవాలని సూచించారు.

# లాభాల బాటలో బీబీనగర్ సహకార సంఘం : చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త
గతంలో ఉన్న సుమారు రూ.32 లక్షల లోటు బడ్జెట్‌ను అధిగమించి సుమారు రూ.70 లక్షల లాభాల బాటలో సహకార సంఘంను ముందుకు తీసుకురావడం జరిగిందని సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సంఘంలో రూ.70 లక్షల ఆదాయం ఉండగా, అదనంగా పశువులు, మేకల యనినిట్ల ఏర్పాటు కోసం రూ.80 లక్షల రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో మరో రూ.50 లక్షలు రైతుల కోసం పంట రుణాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మూసీ గుణాలు పరివాహన ప్రాంత రైతుల కోసం ఎరువులు అందించేందుకు అనువుగా ఉన్న మట్టుగూడెంలో సహకార సంఘం ఆద్వర్యంలో గోదాం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సేవలు అందించడం జరుగుతుందన్నారు



# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : జెడ్పీ చైర్మన్ సందీప్‌రెడ్డి

బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త



ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని గూడూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన ప్రారంభోత్సవం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మేలైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రజల వద్దకు వైద్యం అందుబాటులోకి తేవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచు గడ్డం బాల్‌రెడ్డి, ఎంపిటిసి స్వప్న శేఖర్‌గౌడ్, ఎంపిడిఓ శ్రీవాణి, గూడూరు నరోత్తం(రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

# అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్యానికి చేటు

చిట్యాల, మార్చి 29 ప్రభాతవార్త
అధికార దుర్వినియోగం ప్రజాస్వామ్యానికి చేటు చేయడమేనని బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలే అధికార దుర్వినియోగానికి నిదర్శనమన్నారు. దళిత బంధు కేవలం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఇస్తాననడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లేనని విమర్శించారు.

# ఘనంగా స్వచ్ఛా ఉత్సవాలు

చౌటుప్పల్, మార్చి 29 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలో స్వచ్ఛా ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వచ్ఛా మషాల్ మార్చ్ ర్యాలీని నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాల్లో మహిళలకు ఉన్నటువంటి హక్కులను, మహిళల బాధ్యతలను తెలియజేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలను చైతన్యవంతం చేయుటకు పరిసరాల పరిశుభ్రత తదితరాల క్రీడల పోటీలు నిర్వహించి స్వచ్ఛా సర్వేక్షన్‌లో అవార్డులు అందించడం జరుగుతుందన్నారు. స్వయం సమృద్ధితో పాటు మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల స్వాతి, ఇంచార్జి మేనేజర్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్‌రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, ఇఇ రేణుకుమార్, మున్సిపల్ కార్మికులు, ఆర్‌పిలు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులున్నారు.

# పింగల్‌రెడ్డి పరమార్శ

బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం జంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసి ఏర్పుల శ్రీశైలం తండ్రి ఏర్పుల కొమురయ్య బుధవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళ్లు అర్పించి మృతుని కుటుంబ సభ్యులను పరమార్శించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్, జంపల్లి ఎంపిటిసి ముడావత్ వాణీ వీరునాయక్, మాజీ ఎంపిటిసిలు మన్నె బాలరాజు, బొమ్మగాని ప్రతిభ బసవయ్య, బి.అలివేలు, మంగ శ్రీనివాస్ తదితరులున్నారు.

# రైతుల సంక్షేమానికి పెద్దపీట

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 29 ప్రభాతవార్త
సంస్థాన్‌నారాయణపురం వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్ధ సం.ర జమ ఖర్చులనుపై సమీక్షించి తీర్మాణించారు. కార్యాలయం శిథిలావస్థకు చేరినందున కొత్త కార్యాలయ నిర్మాణం చేపట్టాలని తీర్మాణించారు. సభలో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, డైరెక్టర్లు బొదుడ్పల్లి గాలయ్య, గడ్డం పెంటయ్య, ముత్యాల అంజయ్య, నీళ్ల జంగయ్య, రైతులు సిఇఓ శేఖర్, సిబ్బంది శంకర్, వెంకటేశం, యాదయ్య తదితరులున్నారు.

## ముగింపు సభకు కదిలిన కామ్రేడ్లు

నార్కట్‌పల్లి, మార్చి 29 ప్రభాతవార్త

గత 13 రోజులుగా గ్రామాలలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి, కేంద్ర ప్రభుత్వ విధివిధానాలకు వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించుకుంటూ సాగుతున్న జనచైతన్య యాత్ర ముగింపు సభకు నార్కట్‌పల్లి మండలం నుండి రెండు జీపులలో కామ్రేడ్లు తరలి వెళ్ళారు.కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించుకుంటూ తెలంగాణ రాష్ట్రం మొత్తం జరిగిన యాత్ర ముగింపు సభకు హైదరాబాదులో ఇందిరా పార్కు దగ్గర నిర్వహించిన ధర్నా లో మండల నాయకులు పాల్గొన్నారు.కార్యక్రమంలో సిపిఐయం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కల్లూరి యాదగిరి మండల కమిటి సభ్యులు కొప్పు శ్రవణ్,



ఆమనగంటి ఐలయ్య, దండు రవి, పులిపెల్లి శంకర్ రెడ్డి, పంగ భిక్షం, భగవంత్ రెడ్డి, దండు శంకర్, బొల్లెద్దు సైదులు, దండు నాగరాజు, ఆమనగంటి గోపీనాథ్, అశోక్, మంద గోపాల్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతతో మెరుగైన సేవలు అందించాలి

నార్కట్‌పల్లి, మార్చి 29 ప్రభాతవార్త

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను వినియోగించుకొని సమాజానికి అవసరమైన సేవలు త్వరితగతిన పారదర్శకంగా అందించే వెసులుబాటు కలిగిందని, ఈ అవకాశాన్ని మరింతగా వినియోగించుకుని మెరుగైన ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి అన్నారు.బుధవారం భారతీయ స్టేట్ బ్యాంక్ ఆర్థిక సహాయంతో ఏర్పాటైన బ్యాంకింగ్ పీఠం ఆధ్వర్యంలో డిజిటల్ కరెన్సీ అనే అంశంపై నిర్వహించిన ఒక్క రోజు సింపోసియంకు ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు.కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులకు డిజిటల్ లావాదేవీలు, బ్యాంకింగ్ రంగంలో ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం కామర్స్



అధ్యాపకులు ప్రధాన వక్తగా విభిన్న విషయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఓఎస్‌డి అల్వాల రవి, పీఠం అధ్యక్షుడు డా॥ఆకుల రవి, సభ్యులు డా॥కౌత శ్రీదేవి, డా॥అరుణ ప్రియ, డా॥కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య ఆర్.రేఖ, డా॥శ్రీలక్ష్మి,లక్ష్మీప్రభ,పందరయ్య వివిధ కళాశాలల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకునికి అశ్రునివాళి

నార్కట్‌పల్లి, మార్చి 29 ప్రభాతవార్త

పార్టీ సీనియర్ నాయకులు రాజకయంగా ఎంతో అనుభవం ఉన్న పట్టణ కేంద్రానికి చెందిన పుల్లెంల కృష్ణయ్య గౌడ్ బుధవారం అకాల మరణం చెందగా ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఆయనకు నివాళులు అర్పించడానికి పెద్ద ఎత్తున రాజకీయ నాయకులు, వివిధ పార్టీల నాయకులు తరలి వెళ్ళారు.ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు జెరిపోతుల భరత్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐతరాజు వెంకన్న, అనిల్ రెడ్డి, ప్రసాద్ తదితరులు కృష్ణయ్య మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ఆయన మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.



## ఘనంగా ఆవిర్భావ వేడుకలు

నార్కట్‌పల్లి, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ వేడుకలను మండలంలోని తెదెపా నాయకులు ఘనంగా నిర్వహించుకున్నారు.బుధవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో తెదెపా జెండాదిమ్మె వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి బడుగు బలహీన వర్గాల ప్రజల కొరకు నిర ంతరం కృషి చేసినది తెలుగుదేశం పార్టీ అని అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బందారపు శివరాం ప్రసాద్, సీనియర్ నాయకులు లింగాల యాదయ్య, చెన్నారపు సత్తయ్య, పుల్లెంల మురళి, చిరుమర్తి సైదులు,చింత రాజు, లక్ష్మణ్,బొబ్బలి మల్లేష్, బొల్లెద్దు రామలింగయ్య, బికె రెడ్డి, లింగాల నరేందర్, జెరిపోతుల యాదగిరి, విశ్వేశర్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలి

నార్కట్‌పల్లి, మార్చి 29 ప్రభాతవార్త

అకాల వర్షం, ఈదురు గాలులతో కూడిన వర్షాలకు దెబ్బతిన్న పంటల నష్టాన్ని పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి సంబంధిత వ్యవసాయ అధికారులకు సూచించారు.బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సంబంధిత వ్యవసాయ అధికారులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా సర్వేలను నిర్వహించాలి బాధపడే రైతులకు మనోధైర్యం కల్పించాలని కోరారు.ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతులకు ఎలువంటి అన్యాయం జరగదని వారికి అవగాహన కల్పించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి, రైతు బంధు అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి గిరి ప్రసాద్, సంబంధిత మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## నల్లగొండ వాసికి డాక్టరేట్

నార్కట్‌పల్లి, మార్చి 29 ప్రభాతవార్త



కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల పరిశోధకురాలు నల్లగొండ వాసి కట్ట కిరణ్మయికి డా॥సబీనా హెరాల్డ్ పర్యవేక్షణలో "ఆక్యుపేషనల్ స్ట్రెస్ అమాంగ్ సింగిల్ పేరేంట్స్- ఏ సట్డఈ ఆఫ్ సెలెక్ట్ ప్రొఫెషన్స్" అనే అంశంపై పరిశోధనకు గాను మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి గోపాల్ రెడ్డి గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు.తెలంగాణ వ్యాప్తంగా ఒంటరి తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న పని ఒత్తిడి అంశాన్ని పరిశోధించినందుకు గాను డాక్టరేట్ పట్టాను అందుకున్నారు.ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ ఉపయుక్తమైన మరిన్ని పరిశోధనలు విశ్వవిద్యాలయం నుండి రావాలని కాంక్షించా రు.కార్యక్రమంలో అల్వాల రవి, సబనా హెరాల్డ్,అలువాల రవి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణయ్యకు నివాళులు

నార్కట్‌పల్లి, మార్చి 29 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన పుల్లెంల కృష్ణయ్యగౌడ్ అకాల మరణం చెందినవ ఇషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో స్థానిక నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## వాగ్మి అగరు బత్తీలకు గుర్తింపు

ఆలేరు, మార్చి 29, ప్రభాతవార్త:




ఢిల్లీలో జరిగిన అర్బన్ డవలప్‌మెంట్ మినిస్ట్రీ, పర్యావరణ మృత్యశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జీరో వేస్ట్ డే సందర్భంగా చెత్త నుండి సంపదను ఎలా సృష్టించాలి. అందులో బాగంగా స్వేచ్ఛా దూత్ ర్యాలీని చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం నుంచి పది మందిని సీడీఎంఏ కలెక్టర్ సత్యానారాయణ ఆధ్వర్యంలో స్వేచ్ఛాదూతలుగా ఢిల్లీలోని ర్యాలీలో పాల్గొన్నారు. ఆలేరు మున్సిపాలిటీ నుంచి అన్నపూర్ణ ఆధ్వర్యంలో వాగ్మి ప్రాజెక్టులో కొబ్బరి చిప్పలు, ఆవుపేడ, వాడిన పేపర్లతో పెన్నులు, అగరు బత్తీలు ఉత్పత్తులను తయారు చేసే విధానాన్ని తెలిపారు. వాగ్మి ప్రాజెక్టు మంచి గుర్తింపు వస్తుందని ఆలేరు తాహసీల్దార్ రామకృష్ణ తెలిపారు.

## ఎల్‌ఓసి అందజేత

నార్కట్‌పల్లి, మార్చి 29 ప్రభాతవార్త



ఆపన్నులకు అభయహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.బుధవారం నకిరేకల్ మండలం కడపర్తి గ్రామానికి చెందిన బెల్లి పద్మకు రూ.2.5లక్షలు, పాలెం గ్రామానికి చెందిన కలమ్మకు రూ.80వేలు, కట్టంగూరు మండలం ఈదులూరు గ్రామానికి చెందిన పుష్పలతకు రూ.2.5లక్షలు అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన ఎల్‌ఓసి పత్రాలను వారి వారి కుటుంబ సభ్యులకు నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

## నేడు స్వామి వారి దివ్య కళ్యాణం రేపు పట్టాభిషేకము

నార్కట్‌పల్లి, మార్చి 29 ప్రభాతవార్త

వసంతనవరాత్రి ఉత్సవాలలో భాగంగా పురోత్తముడైన శ్రీశ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం స్థానిక శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా కన్నులపండువగా నిర్వహించడానికి ఆలయ పాలక మండలి సభ్యులు కమిటి చైర్మన్ బందారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ప్రతి సంవత్సరం గ్రామ ప్రజలందరూ ఒకే చోట ఏకమై స్వామి వారి దివ్యకళ్యాణంలో పాల్గొంటారు.ఆలయ అనువంశిక ప్రధాన అర్చకులు కారంపూడి సంపత్ కుమార్ ఆచార్యుల ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమానుసారంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించబడునని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ చైర్మన్ కోరారు.ఉదయం 6గంటలకు అభిషేకము,9 గంటలకు ఎదురుకోలోత్సవము, 11 గంటలకు స్వామి వారి దివ్యకళ్యాణం, తీర్థప్రసాద గోష్ఠి, మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ , రాత్రికి స్వామి వారి హనుమంత వాహన సేవ కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు.కాగా మొదటి సారి ఆలయంలో స్వామి వారి పట్టాభిషేక మహోత్సవము కూడా శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

# కెసిఆర్ ప్రభుత్వానికి అండగా ఉందాం: ఎమ్మెల్యే భాస్కర్‌రావు



మిర్యాలగూడ రూరల్, ప్రభాతవార్త

సబ్బండవర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా ఉందామని మిర్యాలగూడ నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కెటి రామారావు ఆదేశాల మేరకు ప్రభుత్వం, పార్టీ మధ్య సమన్వయం సాధించడం, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా బుధవారం పట్టణ సమీపంలోని శ్రీమన్నారాయణ ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని వెంకటాద్రిపాలెం, జంకుతండా, శ్రీనివాస్‌నగర్, తుంగపాడ్, జటావత్‌తండా, లావూడితండా, అన్నారం, జప్తివీరప్పగూడెం, చిల్లాపురం, ఐలాపురం తదితర గ్రామాలకు సంబంధించిన పార్టీ కార్యకర్తలు, నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న తనకు అండగా ఉండడంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేలా అందరూ కృషి చేయాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి రావాలన్నారు. అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదని, రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులైనా నియోజకవర్గ అభివృద్ధికి తీసుకవస్తానని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకు ముందుకు ప్రభుత్వ అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై కళాకారులు ఆట-పాటలతో సభికులకు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మౌలిక వసతుల కల్పన చైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి గ్రామాల, పట్టణాల సత్వర, సమగ్రాభివృద్ధికి పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలను చేపట్టి వాటిలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షులు గడగజు ఏడుకొండలు, పాక్స్ చైర్మన్లు, సర్పంచులు బారెడ్డి అశోక్‌రెడ్డి, బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), పేలపోలు శ్రీలత, అంబటి వీరారెడ్డి, మల్లికంటి అనూషరేణుబాబు, మాలోతు అంజమ్మ, ధరావత్ రాంచందర్‌నాయక్, కళమ్మసైదానాయక్, మాజీ ఎంపిపి తిరుపతమ్మ, మాజీ డైరెక్టర్ పులిజగదీష్, ఎంపిటిసిలు, పాక్స్ చైర్మన్లు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బకాల్‌వాడ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా



మిర్యాలగూడ క్రైం, మార్చి 29 ప్రభాతవార్త

పట్టణంలోని బకాల్‌వాడి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్ధార్థ అన్నారు. బుధవారం వార్డు కౌన్సిలర్ సుజాత విద్యార్థినిలకు శానిటరీ, పాడ్స్ పంపిణీ చేయగా డాక్టర్ లక్ష్మిప్రసన్న ఆరోగ్య సూత్రాలు వివరించారు. ఫౌండేషన్ వారి సహకారంతో విద్యార్థినిలకు ప్రతి నెల పాడ్స్ అందజేస్తామని కౌన్సిలర్ సుజాత పేర్కొన్నారు. అనంతరం పాఠశాల గ్రంధాలయాన్ని పరిశీలించిన సిద్ధార్థ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని, పాఠశాలలో పారిశుద్ధ్య చర్యల కోసం ప్రతి నెల స్వీపర్‌కు రూ.5వేలు ఆర్థికసాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కస్తూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్‌కు ఘనంగా నివాళులు



మిర్యాలగూడ అర్బన్, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావం దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం టిడిపి నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసి బస్టాండ్ వద్ద పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి రాష్ట్ర అధికారప్రతినిధి, నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ నెల్లూరు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదే విధంగా పట్టణ పార్టీ కార్యాలయంలో జాతీయ పార్టీ క్రమశిక్షణ సంఘం సభ్యులు, పార్లమెంట్ పరిశీలకులు, నియోజకవర్గ ఇంచార్జ్ బంటు వెంకటేశ్వర్లు టిడిపి జెండా ఆవిష్కరించి ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. టిడిపి హయంలో పేదలకు అందించిన సంక్షేమ పథకాలు, పటేల్, పట్వారి వ్యవస్థ రద్దు ద్వారా దేశంలో ఆదర్శ నాయకుడిగా ఎన్‌టిఆర్ నిలిచారని కొనియాడారు. విజన్ ఉన్న నేతగా చంద్రబాబు పార్టీని మరింత అభివృద్ధి పథకంలోకి తీసుకెళ్లనట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, మండల కన్వీనర్ చిలకల వెంకన్న, నాయకులు గోపికృష్ణ, మచ్చ సైదులు, కాసుల సత్యం, జడ రాములుయాదవ్, అంజిబాబు, జానిమియా,

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సంబరాలు



మద్దిరాల, మార్చి 29, ప్రభాతవార్త:

తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో మద్దిరాల మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా రైతుబందు సమన్వయ సమితి కోఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్ అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం సభా ప్రాంగణానికి వేలాది మందితో బయలుదేరిన తుంగతుర్తి శాసనసబ్యులు గాదరి కిషోర్‌కుమార్ బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు బతుకమ్మలు, బోనాలతో, కార్యకర్తలు డప్పు దరువులో సందడితో పార్టీ శ్రేణులు బారీ ర్యాలీ నిర్వహిచడంతో గులాబీ మయంగా మారిన మద్దిరాల కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, జెడ్‌పీటీసీ కన్నా సురాంబా, వీరన్న, మండల రైతుబంధు సమితి కోఆర్డినేటర్, ఆకుల ఉప్పలయ్య, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, జిల్లా రైతుబంధు సమన్వయ సమితి కమిటీ సబ్యులు మల్లు కపోతంరెడ్డి, ప్రధాన కార్యదర్శి సూర్యాని నరసింహారావు, వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుందూరు విష్టువర్ధన్‌రెడ్డి, కోడి శ్రీనివాస్, వివిద గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలు సమయపాలన పాటించాలి



త్రిపురారం, మార్చి 29 ప్రభాతవార్త

ఉపాధి హామీ కూలీలు సమయపాలన పాటించాలని త్రిపురారం ఎంపిడిఓ అలివేలుమంగమ్మ తెలిపారు. బుధవారం స్థానికంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీల సంఖ్యను పెంచాలన్నారు. మండలంలోని 32 గ్రామపంచాయతీల్లో ప్రస్తుతం 55శాతంతో సుమారు 1800మంది పనిచేస్తున్నారని, వాటిని పెంచేందుకు ప్రతి గ్రామపంచాయతీల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఉపాధి హామీ పనుల్లో చేపట్టే పనులను గుర్తించాలన్నారు. కూలీలకు వేతనాలు చెల్లించేందుకు ఆధార్, జాబ్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, సెల్‌ఫోన్ అనుసంధానం తప్పని సరిఅని ఈ-మస్టర్ విధానంలో పని ప్రదేశంలో ప్రత్యేక యాప్‌ఫోటోను అప్‌లోడ్ చేయాలని, కూలీలు నిర్ణీత సమయంలో పనిచేసి గరిష్ట వేతనాన్ని పొందాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో ప్రస్తుతం పంటకాలువ పూడికతీత, కందకాల తవ్వకం తదితర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కూలీలు నిర్ణీత సమయంలో పనులు ప్రారంభించి నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేసి గరిష్ట వేతనాన్ని పొందాలన్నారు. ఆమె వెంట ఎపిఓ సూరానాయక్, ఇసి కిరణ్‌లున్నారు.

## డిఎంహెచ్‌ఓ ఆకస్మిక తనిఖీ

నూతనకల్, మార్చి 29, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పెదనెమిల గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని డిఎంహెచ్‌ఓ డాక్టర్ కోటాచలం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, సర్పంచ్ మరాఠి రామస్వామి, మండల వైధ్యాదికారి ఆశ్రిత, కంటి వెలుగు కార్యక్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమాఖ్యతను సాధించడంలో యువత పాత్ర కీలకం



యాద్గార్‌పల్లి(మిర్యాలగూడరూరల్), ప్రభాతవార్త

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సామాజిక సేవా దృక్పథం అభినందనీయమని సర్పంచ్ దుండిగాల యాదమ్మశ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు. బుధవారం యాద్గార్‌పల్లిలో కెవిఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 వాలంటీర్లు గ్రామంలో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపును ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జాతీయ సేవ పథకం, ప్రాముఖ్య, విశిష్టతను వివరించి జాతీయ సమాఖ్యతను సాధించడంలో యువత పాత్ర ముఖ్యమని తెలియజేశారు. ఇంచార్జ్ ప్రిన్సిపల్ వెంకటరమణ మాట్లాడుతూ గ్రామంలో వారం రోజుల పాటు విద్యార్థులు సామాజిక సేవ కార్యక్రమాన్ని నిర్వహించి పరిశుభ్రత, ఆరోగ్యం, మూఢనమ్మకాలు, మద్య నిషేదం తదితర విషయాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వెంకటమ్మ, ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ నరసింగ్ కోటయ్య

# ప్రతి పల్లెకి అభివృద్ధి.. ప్రతి ఇంటికి ప్రజా సంక్షేమం

మోతె, ప్రభాతవార్త:

ప్రతి పల్లెకి అభివృద్ధి.. ప్రతి ఇంటికి ప్రజా సంక్షేమ పథకాలు అందుతున్నాయని శాసనసభ్యులు మల్లయ్యయాదవ్, కార్పొరేషన్ చైర్మన్ మెట్ట శ్రీనివాస్ అన్నారు. బుధవారం మోతె మండలం సిరికొండ గ్రామంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతూ కేసీఆరే దేశానికి శ్రీరామరక్ష అని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న ప్రతీసంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుభందాన్ని బలోపేతం చేస్తాయన్నారు. సీబీఐ, ఈడీ, ఐటీ దాడులను కేంద్ర ప్రభుత్వం తమ స్వార్థ రాజకీయాల కోసం ఏవిధంగా ఉపయోగించుకుంటున్నాడో ప్రజలకు తెలియజేయాలని కోరారు. గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వమించారు. అనంతరం జండా ఆవిష్కరణ చేసి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్‌కుమార్, ఆరె లింగారెడ్డి, ఏలూరి వెంకటేశ్వరరావు, కొండపల్లి వెంకటరెడ్డి, ముప్పాని శ్రీదర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు నరసింహారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కాంపాటి వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు పల్సు మల్సూర్, రాంకోటి, మిక్కిలినేని సతీష్, నూకల శ్రీనివాస్‌రెడ్డి, యువత అధ్యక్షులు పాషా, బీఆర్ఎస్ నాయకులు



కొండా వెంకన్న, శ్రీనివాస్‌గౌడ్, మద్ది మధుసుదన్‌రెడ్డి, సంద్ర పద్మ, మదు, గురికృష్ణ, కండక్టర్ వెంకన్న, ముత్తయ్య, నాగేష్, దేవుల, బానోత్ వెంకన్న, ఆయాగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు కార్యదర్శులు, బీఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంద సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు మహిళలు బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలకు న్యాయం

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*నకిరేకల్, మార్చి 29, ప్రభాతవార్త :*

బిఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన వడ్డెర కులస్థులు 50 కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి వివిధ పార్టీల వారు పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరుతున్నారని వారి విశ్వాసాలను వమ్ముచేయకుండా ప్రతి కార్యకర్త అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు.



పార్టీలో చేరిన వారిలో బొంత చంద్రయ్య, బొంత శ్రీను, వరికుప్పల శ్రీను, గండికోట నర్సింహ్మా, పల్లపు శేఖర్, బొంత కళ్యాణ్, ఉదయ్‌కిరణ్, వెంకన్న, యాదయ్య, లక్ష్మయ్య, రాము, రాములమ్మ, మహేష్, వెంకటేశ్, గణేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు యల్లపు రెడ్డి సైదిరెడ్డి, కౌన్సిలర్ మట్టిపల్లి వీరుకవిత, మాజీ ఎంపిటిసి గుర్రం గణేష్, చిట్యాల అశోక్, జనార్థన్, రాజా పాల్గొన్నారు.

## పైపులైన్ పనులను ప్రారంభించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

*గుర్రంపోడ్, మార్చి 29, ప్రభాతవార్త :*

గుర్రంపోడు మండలం నడికుడ గ్రామంలో ప్రజల తాగునీటి అవసరాల కోసం పైపులైన్ పనులను ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ దూర దృష్టితో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకూడదని మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల ద్వారా మంచినీరు ఇచ్చారని కొనియాదారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వజ్జ ధనుంజయ, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖరరావు, సర్పంచ్ మహ్మద్ సత్తార్, జిల్లా నాయకులు పోలేని ముత్యాలు, యువజన అద్యక్షులు కుప్ప పృద్వీరాజ్, సోషల్ మీడియా ఉపాధ్యాయులు కట్ట సత్యనారాయణ, ఉప సర్పంచ్ అరుణ కేశవులు, మాజీ ఎంపిటిసి సంజీవరెడ్డి, కలకొండ గోపయ్య, వార్డు మెంబర్లు కొండ నరేష్, బైరు శంకర్, నల్ల వెంకన్న, పిఎసిఎస్ డైరక్టర్ వెంకన్న గౌడ్, గ్రామ సీనియర్ నాయకులు కృష్ణమాచిరి, లింగయ్య, పెంటయ్య, వెంకన్న, విజయ్, రాములు, రాజు, యాదగిరి, లింగయ్య, అంజయ్య, నాగరాజు, సైదులు, జహంగీర్, గ్రామస్తులు,పాల్గొన్నారు.



## చెట్టును ఢీ కొన్న లారీ

### క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్

### గంటసేపు శ్రమించి బయటకు తీసిన స్థానికులు

*నేరేడుచర్ల, మార్చి 29, ప్రభాతవార్త :*



మద్యం మత్తులో లారీ నడుపుతూ చెట్టును ఢీకొట్టడంతో డ్రైవర్ తీవ్రగాయాలై క్యాబిన్ ఇరుక్కుపోయిన సంఘటన బుధవారం మండలంలోని దిర్శించర్ల గ్రామ శివారులో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని లక్ష్మిపురం గ్రామానికి చెందిన ఇక్కత్ రమేష్ కోదాడలోని ఒక ప్రైవేట్ లారీపై డ్రైవర్‌గా పని చేస్తున్నారు. పాలకవీడు మండలంలోని దక్కన్ సిమెంట్ కర్మాగారం నుండి సిమెంట్ లోడు చేసుకొని కోదాడకు వెళ్తుండగా నేరేడుచర్ల జానపహాడ్ రహదారి మధ్యలోని దిర్శించర్ల సబ్ స్టేషన్ సమీపంలో అదుపు తప్పి చెట్టును ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రమేష్ క్యాబిన్‌లో ఇరుక్కపోగా స్థానికులు, పోలీసులు సుమారు గంటసేపు శ్రమించి బయటకు తీశారు. గాయాలైన రమేష్‌ను 108లో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో లారీ డ్రైవర్ రమేష్ మద్యం తాగి వాహనాన్ని నడపడం వల్లనే ఈ ప్రమాదం సంభవించిందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదం జరగడం వలన ట్రాఫిక్ నిలిచిపోయింది.

## ఎంసి, పిఎసి, ఐకేపి కేంద్రాలను వెంటనే తెరిచి రైతాంగాన్ని ఆదుకోవాలి

### : తెలంగాణ ఉద్యమ నేత యానాల లింగారెడ్డి

*నకిరేకల్, మార్చి 29, ప్రభాతవార్త :*



ఆరుగాలం కష్టపడి పండించిన వరి రైతాంగానికి పండించిన పంటను అమ్ముకోవడానికి ప్రభుత్వ అధికారులు యుద్ధ ప్రాతిపాదికన ఏప్రిల్1 కొనుగోలు కేంద్రాలను తెరిచి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరుతూ ఆసంగి సీజన్ మొదలై ఇప్పటికి 10రోజులై కోసిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి దళారుల చుట్టూ, మిల్లర్ల చుట్టూ తిరుగుతూ పెట్టిన పెట్టుబడులు వస్తాయో రావోనని ఇబ్బందులకు గురై ఆగమౌవుతున్న రైతాంగాన్ని రైతు ప్రభుత్వమైన కేసిఆర్ ముందు చూపుతో అధికారులను అప్రమత్తం చేసి రైతాంగాన్ని వరి పంటలను కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

## సేవా దృక్పథమే జాతీయ సేవా పథకం లక్ష్యం

*నల్లగొండ టౌన్, మార్చి 29, ప్రభాతవార్త :*



నల్లగొండ పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ పిజి కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జి.చెన్నారం మరియు లింగాలగూడెం గ్రామపంచాయతీ పరిధిలో వేసవికాలం ప్రత్యేక శిబిర కార్యక్రమం 5వ రోజు భాగంగా గ్రామపంచాయతీ పరిధిలో హరితహారం, పచ్చదనం పరిశుభ్రత, అంటువ్యాధుల నిర్మూలన, మధ్యపాన నిషేదం మొదలైన విశేషాలపై ప్రధాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో జి.చెన్నారం గ్రామపంచాయతీ పరిధిలో తడిచెత్త, పొడి చెత్తను వేరు చేసే చెత్త కుండీ గూనలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కళాశాల అకాడమిక్ డైరక్టర్ గుండెబోయిన జానయ్య, నెహ్రూ, యువ కేంద్ర నల్లగొండ సభ్యులు కొండా నాయక్, జి.చెన్నారం పంచాయతీ సర్పంచ్ ఉప్పునూతల వెంకన్న, లింగాలగూడెం గ్రామ సర్పంచ్ ధనమ్మ సైదులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నరేష్, శ్రావణి కళాశాల సిబ్బంది కృష్ణయ్య, మౌనిక అదేవిధంగా ఈ కార్యక్రమంలో డిగ్రీ పిజి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వపరిపాలనా దినోత్సవం

*పెద్దవూర, మార్చి 29 ప్రభాతవార్త*

మండలంలోని ఆశ్రమ పాఠశాలలో బుధవారం స్వపరిపాలనా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయలుగా ఒక్కరోజు పాత్ర పోషించారు. ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను భోదించారు. కలెక్టర్‌గా సిద్దార్థ, డిటిడివోగా శ్యాంసన్, ఎటిడివోగా రంగా, ఎసిఎంవోగా శర్మన్, ప్రధానోపాధ్యాయుడిగా అంజి, వార్డెన్‌గా రమేష్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజి, వార్డెన్ బాలకృష్ణ, ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, షబ్బీర్, కృష్ణ, శ్రీను, సైదులు, షాహిన్‌బేగం, రామయ్య, శాంతి, కన్వర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయం జీవన వైవిధ్యం గురించి దేశ్‌పాండే ఫౌండేషన్ అవగాహన సదస్సు

*గుర్రంపోడ్, మార్చి 29, ప్రభాతవార్త :*



గుర్రంపోడ్ మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో దేశ్‌పాండే ఫౌండేషన్ వారు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు పత్తి మరియు ఇతర సుస్థిర వ్యవసాయం గురించి కార్బన్ ఎరువులను వాడటం వలన కలిగే పంట లాభాలను గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. భూమి మీద రసానిక ఎరువులు ఎక్కువ వాడటం వల్ల రానున్న కాలంలో పెను ప్రమాదాలకు దారి తీయవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పియు మేనేజర్ పావని మరియు సహ ఉద్యోగులు, గ్రామ సర్పంచ్ గట్టుపల్లి నిర్మల మణిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, రైతులు పాల్గొనడం జరిగింది.

## పోషణ పక్ష కార్యక్రమం

*నాంపల్లి, మార్చి 29 ప్రభాతవార్త*

మండలంలోని ఫకీర్‌పురం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ స్వర్ణ గర్భిణీలు, బాలింతుల, చిన్నారులకు పోషకాహారం వినియోగంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. చిరుధాన్యాల ప్రాధాన్యత తెలిపి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త అలివేలు, స్కూల్ టీచర్లు రమేష్, హిం, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## రమేష్‌నాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*పెద్దవూర, మార్చి 29 ప్రభాతవార్త*

మండల పరిధిలోని పొట్టివానితండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమావత్ రమేష్‌నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి బుధవారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. వైద్యులు సలహాలు పాటిస్తూ మంచి వైద్యం తీసుకోవాలన్నారు. ఆయన వెంట నాయకులు భగవాన్‌నాయక్, నడ్డి లింగయ్య యాదవ్, సుంకిరెడ్డి సంజీవరెడ్డి, శంకర్‌నాయక్, రమావత్ రవికుమార్, విజయ దశ్రు నాయక్, వినోద్, సోమనాథ్, బాలునాయక్, రాజునాయక్, అశోక్, రాంబాబు, జబ్బార్, నాగనాయక్, నాగి, దస్రునాయక్, తండా వాసులు పాల్గొన్నారు.

## చెర్కుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

*కేతేపల్లి, మార్చి 29, ప్రభాతవార్త :*



చెర్కుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో బుధవారం 29 03 2023 నుండి19 04 2023 వరకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమము చెర్కుపల్లి గ్రామ సర్పంచ్ బొస్క ప్రసాద్ మరియు వైస్ ఎంపిపి బొస్క మాధవిసాగర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ ఎంవి లక్ష్మినారాయణ, కంటి వెలుగు డాక్టర్స్, సూపర్వైజర్, పిహెచ్‌సి హెల్త్ అసిస్టెంట్, ఆశ వర్కర్స్, సిబ్బంది మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# నక్కలగండి ప్రాజెక్టు పూర్తి అయ్యేదెన్నడు..

**చందంపేట,29మార్చి, ప్రభాతవార్త:**

నల్లగొండజిల్లా వాసుల చిరకాల స్వప్నమైన ఎస్ఎల్‌బిసి సొరంగమార్గం పనులు 16ఏళ్లుగా కొనసాగుతూనే ఉన్నాయి. శ్రీశైలం మిగులు జలాలను సొరంగంమార్గం ద్వారా ఇక్కడికి తీసుకొచ్చి 3.50 లక్షల ఎకరాలకు సాగు, తాగు, నీరు అందించేందుకు 2005లో అప్పటి ప్రభుత్వం రూ.1925 కోట్ల వ్యయంతో రెండు జిల్లాల సరిహద్దుల్లో సొరంగమార్గం పనులకు శ్రీకారం చుట్టింది.ఈ పనులను ఓ నిర్మాణ సంస్థ టెంటర్ దక్కించుకుంది. చందంపేట మండలం తెల్దేవరపల్లి గ్రామ సమీపంలో 7.25 కిలో మీటర్ల సొరంగ మార్గం -2 తవ్వకాల పనులను ఉప గుత్తేదారులుగా మరో కంపెనీకి రూ.131కోట్ల వ్యయంతో అప్పగించారు. చేసిన పనులకు బిల్లులు చెల్లించలేక పోవడం సొరంగ మార్గం పనులు నేటికి కొనసాగుతూనే ఉన్నాయి.



**ప్రాజెక్టు స్వరూపం ఇలా....**

శ్రీశైలం మిగులు జలాలు 7.25 టిఎంసిలను నక్కలగండి వద్ద చేపడుతున్న బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో నిల్వచేయాలి.

రిజర్వాయర్ నుంచి నక్కల గండి సొరంగ మార్గం -2 ద్వారా పెండ్లి పాకాల ప్రాజెక్టుకు తరలించి అక్కడినుండి ఏకెబిఆర్ ప్రాజెక్టుకు మళ్ళించాలి.

2005 లో రూ.1925కోట్లకు రూపకల్పన చేయగా ప్రస్తుతం రూ.4వేల కోట్లకు పెంచారు. 43.75 కి.మీ.లకు 9కి.మీ.ల సొరంగం పనులు చేపట్టాల్సి ఉంది.

**కొత్త ఉప గుత్తేదారులకు పనులు అప్పగింత:**

16ఏళ్ల విరామం తర్వాత సొరంగమార్గం -2కాంక్రీట్ పనులకు ఓ నిర్మాణ సంస్థ నిర్వాహకులకు ప్రధాననిర్మాణ సంస్థ అప్పగించినట్లు తెలుస్తోంది. ఈమేరకు దాదాపు 3 కి,మీ.లకు కాంక్రీట్ పనులు చేయాల్సి ఉంది. వీటిని చేపట్టేందుకు గత నెల తెల్దేవరపల్లి గ్రామ సమీపంలో సొరంగమార్గానికి వివిద వాహనాలను తరలించారు.

**సర్వే చేసిన ఫలితం లేదా...**

జలాశయం ముంపునకు తెల్దేవరపల్లి నక్కల గండి,మోత్యాతండాలకు చెందిన 820 ఎకరాలతో పాటు నక్కలగండి తండా ముంపునకు గురవుతాయి. అధికారులు నిర్లక్ష్యం వల్ల ఇంకా 65 ఎకరాలకు పరిహారం అందకపోవడంతో భూనిర్వాసితుల, ప్రభుత్వం కార్యాలయాల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. నక్కలగండి తండాలో 95 గృహాలు ఖాళీ స్థలాలు చెట్లు తదితరాలను సర్వేచేసి నాలుగేళ్లయినా ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజి అందలేదు.



**మమ్మల్ని పట్టించుకోండి సారు...**

......సపావట్ నిరంజన్



ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజి కోసం పాట్లు పడుతున్నాం,ప్రభుత్వ కార్యాయాల చట్టూ తిరగలేకపోతున్నాం. ప్రాజెక్టులో భాగంగా మా తండా ముంపునకు గురవుతున్నా పరిహారం ఇప్పించేందుకు పట్టించుకునే నాధుడులేడు. ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాలి.

**న్యాయం జరగకుంటే పనులు అడ్డుకుంటాం**

...సపావట్ రమేష్(నక్కలగండి తండా) ప్యాకేజి ఇస్తే ఎక్కడో ఒక చోట స్థిరపడే వాళ్లం.చాలా మంది హైద్రాబాద్, ఇతర ప్రదేశాలకు వలస వెళ్లి బతుకులు వెల్లదీసుకుంటున్నారు. భూములు కోల్పోతున్న మాలాంటి వారకి ఇంటికో ఉద్యోగం కల్పిస్తేనే ఇక్కడినండి వెళతాం.మాకు న్యాయం జరగకుంటే పనులు అడ్డుకుంటాం.

**2023నాటికి కాంక్రీట్ పనులు పూర్తి చేస్తాం**

...చక్రపాణి నీటిపారుదల శాఖ డిఈఏళ్ల తరబడిగా నిలిచిపోయిన కాంక్రీట్ పనులు పూర్తి చేసేందుకు సన్ బీమ్‌గ్రూప్ కంపెనీ నిర్వాహకులు 2023డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు ఒప్పందం కుదుర్చుకుని, పనులు ప్రారంభించారు. పాత గుత్తేదారుల బకాయి వ్యవహారంలో పనులు నిలిపివేసినట్లు తెలుస్తుంది.పనులు నిలిపివేయకుండా చర్యలు చేపడతాం.

# బస్టాండ్‌ను యధావిధిగా కొనసాగించాలి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::**

యాదగిరిగుట్ట ప్రజలకు, భక్తులకు సౌకర్యంగా ఉన్న పట్టణ బస్టాండ్‌ను యధావిధిగా కొనసాగించాలని బుధవారం మాజీ శాసనసభ్యులు, సీపీఐ జాతీయ నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీల ప్రజా సంఘాల ఐక్యత కార్యాచరణ కమిటీ తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. యాదగిరిగుట్ట పట్టణ బస్టాండ్ స్థానిక ప్రజలకు, దేవాలయంకు వచ్చే భక్తులకు ప్రయాణంకు సౌకర్యంగా బస్సు దిగిన వెంటనే కాలినడకన మెట్ల దారిన, కొండపైకి అతి సులువుగా వెళ్ళడానికి అనుకూలంగా ఉంటుందని, బస్టాండ్ చుట్టూ స్థానిక ప్రజలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని అన్ని వ్యాపారాలు నిర్వహించుకుంటూ వేలాదిమంది ఉపాధి పొందుతూ కుటుంబ పోషణ కొనసాగిస్తున్నారని, బస్టాండ్ తరలిస్తే వేలాది మంది ఉపాధి కోల్పోయి రోడ్లపై పడతారని, పట్టణం నిర్మానుషంగా మారే అవకాశం ఉందని తెలియజేశారు. హై స్కూల్ స్థలంలో వసతి గదులు నిర్మాణం చేస్తామని స్కూల్ తరలించి వసతులు గదులు నిర్మాణం చేయకుండా పార్కింగ్‌కు ఉపయోగిస్తున్నారని తెలిపారు. పట్టణంలో నిర్మాణం చేసిన బ్రిడ్జి వలన పట్టణానికి నష్టం జరిగి ప్రజలంతా అసంతృప్తితో ఉన్నారని, కొండపైకి ఆటోలను అనుమతించకపోవడం వలన ఉపాధి లేక ఆటో కార్మికులు ఇబ్బంది పడుతున్నారని, యాదగిరి గుట్ట ప్రాంత ప్రజల సమస్యను పరిశీలించి పరిష్కరించాలని పల్లా వెంకట్‌రెడ్డి కోరారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, సీపీయం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, బీజేపీ పట్టణ అధ్యక్షులు భువనగిరి శ్యామ్‌సుందర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పెరబోయిన మహేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బట్టు సతీష్‌రాజ్, జేఏసీ నాయకులు బండి అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు పోషణ్ పక్వాడా కార్యక్రమం

**ప్రభాతవార్త ప్రతినిధి,**



**మొదటి పేజీ తరువాయి..**

బుధవారం కలెక్టర్ మీటింగ్ హాల్‌లో స్త్రీ శిశు సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ లెవెల్ కన్వర్జెన్సీ సమావేశానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 20 నుంచి ఏప్రిల్ 3 వరకు పోషణ పక్వాడా పేరుతో వారోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుందని ఆమె తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోషణ్ వారోత్సవాలలో భాగంగా తల్లులు, గర్భిణులు, చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె అన్నారు. పోషణ పక్షోత్సవాలు జిల్లాలో సక్సెస్ చేసేందుకు ఆయా శాఖాల అధికారులు సమన్వయంతో కృషి చేస్తునానరని ఆమె వివరించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో ఆహార నియమాలు అవలంభించే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ఇందుకోసం (మిల్లెట్స్) సామలు, కొర్రలు, అరికెలు, జోన్న, సజ్జ, రాగి తదితర పోషకాలు కలిగిన ఆహారంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చినందున, పక్షంరోజులపాటు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారని ఆమె తెలిపారు. అంగన్వాడీ వైద్యఆరోగ్యశాఖ సమన్వయంతో ఆరోగ్యరక్షణకు పాటించాల్సిన సూత్రాలపై అవగాహన కలిగించాలని తెలిపారు. చిరుధాన్యాలల్లోనే విటమిన్స్, పీచు పదార్థాలు కలిగి ఉన్న వాటిని తీసుకోవాలని ఆమె అన్నారు. ఈ సమావేశంలో స్త్రీ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరక్టర్ సుభద్ర, పౌరసరఫరాల శాఖ యం.డి. నాగేశ్వర్‌రావు, సిపిఓ బాల శౌరి, పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం ఇంటింటికి సౌభాగ్యం

## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు

## బిఎల్ఆర్ 4వరోజు హాత్ సే హాత్ జోడో యాత్రకు జేజేలు

**వేములపల్లి, మార్చి 29 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకున్న ప్రతి ఒక్కరికి రూ.5లక్షలు అందించి ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సౌభాగ్యం కలిగిస్తామని మండలం రావులపెంట, మొల్కపట్నం మంగపురం, సల్కునూరు గ్రామ పంచాయితీలో చేపట్టిన బిఎల్ఆర్ హాత్ సే హాత్ భారత్ జోడో యాత్ర4వ రోజు పాదయాత్రలో ఆయన మాట్లాడారు. బిఎల్ఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన హాత్ సే హాత్ భారత్ జోడో యాత్రకు గ్రామాల్లో విశేష ఆధరణ లభించి జనం జేజేలు పలుకుతున్నారు. రావులపెంట గ్రామం నుంచి ప్రారంభమైన హాత్‌సే హాత్ భారత్ జోడో యాత్ర పచ్చరిగడ్డ, మొల్కపట్నం, మంగపురం మీదుగా రాత్రికి సల్కునూరు చేరకుంది. మొలకపట్నం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించిన హాత్ సే మాత్ భారత్ జోడో యాత్ర బృందం కార్యకర్తలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపైకి ఎక్కి అర్హులైన పేదలకు ఇళ్లు పంపిణీ చేయడంలో అధికార విఫలమైందని ఆరోపించారు. తక్షణహే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకులు కాంట్రాక్టర్లుగా అవతారమెత్తి అందిన కాడికి దోచుకుని తింటున్నారని ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతి క్షణం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేసే సామాజిక దృక్పథం కలిగిన బిఎల్ఆర్‌ను రానున్న ఎన్నికల్లో ఆదరించి అసెంబ్లీకి పంపాలని వేములపల్లి ఎంపిపి పుట్టల సునీతకృపయ్య మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్‌లు ప్రజలను కోరారు. కార్యకర్తలు అధికార పార్టీ నాయకుల ప్రలోభాలకు లొగి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీజెండా ప్రతి పేదవాడికి అండగా ఉంటుందని అన్నారు.



నేడు హాత్‌సే భారత్ జోడో యాత్రకు స్వల్పవిరామం. మిర్యాలగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో గత నాలుగురోజులుగా ఉమ్మడి వేములపల్లి మండలంలో నిర్వహించిన హాత్ సే హాత్ భారత్ జోడో యాత్ర గురువారం శ్రీరామనవమి పండుగ సందర్భంగా స్వల్ప విరామం ప్రకటించినట్లు వేములపల్లి ఎంపిపి పుట్టల సునీతకృపయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్‌లు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం శ్రీనివాస్ నాగిరెడ్డి, నర్సయ్య, పాదూరి కిరణ్ రెడ్డి, పేరెల్లి నాగేష్,తమ్మడబోయిన రమేష్, పుట్టల శ్రీనివాస్, వలంపట్ల ఝూన్సీ, ప్రవీణ్, కోలా సైదులు, ముండ్ల కళ్యాణ్ యాదవ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.